



కలసి కూటమిగా..

పదేళ్ల తర్వాత

పదేళ్ల తర్వాత ఎన్‌డీఏతో పొత్తు పెట్టుకుని టీడీపీ బరిలోకి దిగుతుంది. 2014లో బీజేపీతో పొత్తుతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాలకు 16 నియోజక వర్గాల నుంచి టీడీపీ తమ అభ్యర్థులను బరిలోకి దించింది. 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో విజయం సాధించింది. పొత్తులో భాగంగా నరసరావుపేట అసెంబ్లీ నియోజక వర్గాన్ని బీజేపీకి కేటాయించగా అక్కడ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన నల్లమోతు వెంకట్రావు 70 వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. 15 వేల ఓట్ల తేడాతో ఆయన పరాజయం పాలయ్యారు. ఈ పర్యాయం గుంటూరు జిల్లాలో బీజేపీకి పోటీ చేసే అవకాశం దక్కుతుందో లేదో మరో రెండు రోజుల తర్వాతకానీ వెల్లడి కాదు. అయితే గుంటూరు పశ్చిమ సీటు తమకు కేటాయిస్తారనే ఆశలో స్థానిక బీజేపీ నేతలు ఉన్నారు. అయితే వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మంత్రి విడదల రజిని ఎదుర్కోవాలంటే ఇక్కడ టీడీపీకి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో అధిష్ఠానం ఉంది. గుంటూరు తూర్పు, నరసరావుపేట, పెదకూరపాడు అసెంబ్లీ స్థానాలను ఇంకా అధికారికంగా టీడీపీ ఖరారు చేయలేదు.

పొత్తులపై వైసీపీ విష ప్రచారం. ఉంటుందా.. ఉండదా.. అన్న అనుమానాలు.. నెల రోజులుగా ఇదిగో.. అదిగో.. అంటున్న టీడీపీ, బీజేపీ పొత్తు వ్యవహారం శనివారం నాటికి ఒక కొలిక్కి వచ్చింది. టీడీపీ - జనసేన - బీజేపీ పొత్తు కుదిరినట్లు కమలనాథులకు సందేశం అందింది. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని టీడీపీ, బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. జగన్ పాలనతో విసిగి వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదన్న భావనకి సగటు పౌరుడు కూడా వచ్చాడు. ఈ పరిస్థితుల్లో కలిసి కూటమిగా కదనరంగంలోకి దిగేందుకు టీడీపీ-జనసేన పార్టీలకు బీజేపీ తోడవడంతో వారి పొత్తులకు సర్వామోదం లభిస్తోంది. వైసీపీ పాలనలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కేంద్ర సంస్థలు తిరిగి రావాలన్నా.. అప్పుల భారం నుంచి ఉపశమనం కలగాలన్నా.. పాలన గాడిలో పడాలన్నా.. బీజేపీతో కలిసి నడవాల్సిన అవసరం ఉందని సామాన్యులు కూడా భావిస్తోండగా.. అదే జరగడంతో పలువురిలో కదనోత్సాహం నెలకొంది.

పొత్తు ఖరారుతో శ్రేణుల్లో సంబరాలు

- ఇప్పటికే టీడీపీ, జనసేన తాజాగా బీజేపీ
- పొత్తు కుదిరినట్లు కమలనాథులకు సందేశం
- సామాన్య ప్రజల నుంచి కూడా పొత్తుకు మద్దతు
- 17న చిలకలూరిపేట సభకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం

గుంటూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం - జనసేన - బీజేపీ పొత్తు కుదిరినట్లు భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలకు సమాచారం అందింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పేరుతో ఒక లేఖని మూడు జిల్లాల కార్యాలయాలకు పంపించారు. రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు ఆలేఖలో పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లోనే సీట్ల సర్దుబాటు గురించి ప్రకటన చేస్తామన్నారు. ఈ కూటమికి రాష్ట్ర ప్రజలు పెద్దసంఖ్యలో మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు జేపీ నడ్డా తన సందేశంలో పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి పొత్తు కుదిరిన సమాచారం రాగానే ఆ విషయాన్ని కింది స్థాయి నాయకులు, కార్యకర్తలకు స్థానిక నేతలు తెలిపారు. ఆదివారం నుంచే టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేయడం ప్రారంభించాలని ఆదేశించారు. కేంద్రంలోని ఎన్డీఏ కూటమిలో టీడీపీ చేరిక, రాష్ట్రంలో ఉమ్మడి పోటీ, సీట్ల సర్దుబాటు వ్యవహారం కూడా తేలిపోయింది. పొత్తు పొడవకుండా చూడాలన్న అధికార వైసీపీ కుట్రలకు దీటైన జవాబిస్తూ పొత్తు ఖరారవడంతో మూడు పార్టీల శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పొత్తుపై అధికార పార్టీ చేసిన తప్పుడు ప్రచారాలకు సమాధానం చెప్పేందుకు తమ్ముళ్లు, జన సైనికులు సిద్ధమవుతున్నారు. కాగా ఈ నెల 17న ఆదివారం చిలకలూరిపేటలో టీడీపీ-జనసేన ఇదివరకే ఉమ్మడి మేనిఫెస్టో విడుదల భారీ బహిరంగ సభని నిర్వహించేందుకు నిర్ణయించాయి. ఇప్పుడు బీజేపీ కూడా వచ్చి కూటమిలో భాగస్వామ్యమైన దృష్ట్యా ఆ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీని హాజరు కావాల్సిందిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. అందుకు మోదీ సమ్మతించినట్లు సమాచారం. అయితే ప్రధాని మోదీ షెడ్యూల్‌ని బట్టి తేదీ అటు, ఇటు మారినా ఉమ్మడిగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి.

పొత్తును స్వాగతిస్తున్నాం..



టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తును స్వాగతిస్తున్నాం. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను అధిగమించి అభివృద్ధి సాధించాలంటే కేంద్ర సహకారం అవసరం కను కనే చంద్రబాబు పొత్తు నిర్ణయం తీసుకున్నారు. మైనారి టీల ప్రయోజనాలను కాపాడడంలో తెలుగుదేశం ఎప్పు డూ వెనక్కి తగ్గలేదు. బీజేపీతో పొత్తు వల్ల ముస్లీంలు టీడీపీకి దూరమవుతారన్న ప్రచారంలో వాస్తవం లేదు.

-షేక్ మొహిద్దీన్, చీరాల

అనివార్యమనే భావన..

వైసీపీ పాలనలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఘోరంగా దెబ్బతింది. నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజధాని నిర్మాణం ఎక్కడికక్కడ ఆగిపోయింది. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో పారిశ్రామికరంగం ఘోరంగా దెబ్బతింది. ఫలితంగా ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి జిల్లాలోని టీడీపీ, జనసేన శ్రేణులపై అధికార వైసీపీ లెక్కలేనన్ని దాడులకు పాల్పడింది. ఫ్యాక్షన్ రాజకీయాలు పల్నాడు సరిహద్దులు దాటి జిల్లా అంతటా విస్తరించాయి. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా బీసీలపై దాడులు, తగలబెట్టడాలు, మహిళలపై దాడులు, ట్రాక్టర్లతో తొక్కించి చంపడాలు, మైనార్టీలు, దళితుల పథకాల రద్దుతోపాటు అనేక ప్రాంతాల్లో వక్ఫ్ భూములు, చర్చిల ఆస్తుల ఆక్రమణలు వంటి ఎన్నో ఘటనలు జిల్లా వాసులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలు, దళిత, బీసీ వర్గాలు టీడీపీ, బీజేపీ పొత్తుపై సానుకూల వైఖరితో ఉన్నట్లు సమాచారం. రాజధాని నిర్మాణం కొనసాగాలన్నా, త్వరితగతిన పూర్తై రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరి శ్రమలు తిరిగి రావాలన్నా కేంద్రంలో అధికారం చేపట్టగలిగే జాతీయపార్టీ అండ అనివార్యమని రాజధాని వాసులే కాకుండా మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు.

పొత్తుతో రాష్ట్రానికి మేలు..



ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం తీరు బాగాలేదు. నియంతృత్వపోకడలు పోతున్న ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారు.ఈ పరిస్థితుల్లో టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో చేరడం శుభపరిణామం. ఈ కలయిక రాష్ట్రానికి మేలు చేస్తుంది. నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించడానికి ఏకమవుతున్నారు. ఇది ఓటర్లలో కూడా మంచి మార్పునకు దారితీస్తుంది. ప్రజాకంటక పాలనను ఓడించేందుకు ప్రజలు ఏకం కావాలి.

- శివరామిరెడ్డి,అవగాహన సంస్థ కార్యదర్శి, గుంటూరు

కలయిక శుభపరిణామం



రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో టీడీపీ, జనసేనలు బీజేపీతో కలవడం శుభపరిణామం. వీరి పొత్తు రాష్ట్రానికి మేలు చేస్తుంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ప్యాకేజీతో ఆదుకుంటే ప్రజలకు మరింత మేలు చేసినట్లవుతుంది. మొత్తంగా అభివృద్ధి దిశగా పాలనకు ఉపయుక్తంగా ఉంటుంది.

- రంగా బాలకృష్ణ, హోల్‌సేల్ గెయిన్స్, జనరల్ మర్చంట్స్ అసోసియేషన్, గౌరవాధ్యక్షుడు గుంటూరు

రాష్ట్రం అభివృద్ధి కోసం..



రాష్ట్రంలో ముస్లీం మైనార్టీల సంక్షేమం వైసీపీ ప్రభుత్వం మరిచిపోయింది. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ యువతకు ఉపాధి లభించాలన్నా, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు అవసరం. ఐదేళ్లుగా నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటు తుండగా, విద్యుత్ బిల్లులు, ఇంటి పన్నుల భారంతో సామాన్యులు అల్లాడుతున్నారు. పేదల ఆదాయం మాత్రం పెరగడంలేదు. రాష్ట్రంలో ఉపాధిలేక యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్ కోసం ముగ్గురు పొత్తును స్వాగతిస్తున్నాం.

- షేక్ నాగూర్, ములకలూరు, నరసరావుపేట మండలం

పొత్తు అనివార్యం



గడిచిన ఐదేళ్ళుగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగాయి. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం లేదు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర అభివృద్ధికి టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు అనివార్యమే. గడిచిన ఐదేళ్లుగా ఆదాయాలు పెరగలేదు కానిని త్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో పేదలకు కుటుంబ పోషణ భారంగా మారింది.

- కూకట్లపల్లి రాజు, పాలపాడు, నరసరావుపేట



- బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న టీడీపీ, జనసేన బృందం

బొప్పూడిలో కూటమి బహిరంగ సభ

చిలకలూరిపేట అర్బన్: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో విడుదల బహిరంగ సభ ఈ నెల 17న చిలకలూరిపేట మండలం బొప్పూడిలో నిర్వహించాలని ఉమ్మడి నాయకత్వం నిర్ణయించినట్లు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీ, జనసేన నేతలతో కలిసి ఆయన శనివారం సభ జరిగే స్థలాన్ని పరిశీలించారు. బొప్పూడి సమీపంలో 150 ఎకరాల స్థలాన్ని గుర్తించామని, ఈ స్థలం బహిరంగ సభకు అన్ని విధాలా అనువుగా ఉంటుందని కూటమి నేతలు నిర్ణయించారన్నారు. టీడీపీ ఎన్‌డీఏ కూటమిలో చేరిన తర్వాత జరగబోయే సభను విజయవంతం చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపిచ్చారు. పది లక్షల నుంచి 15 లక్షల మంది ఈ సభకు హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీతో పాటు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హాజరవుతారన్నారు. సభ ఏర్పాట్లకు మూడు పార్టీ నేతలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టీడీపీ, జనసేన ఎన్‌డీఏ కూటమిలో చేరడాన్ని వైసీపీ జీర్ణించుకోలేక పోతున్నదని, జగన్‌లో అప్పుడే ఓటమి భయం మొదలైందన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసి నా కూటమికి ప్రజా ఆశీర్వాదం లభిస్తుందన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఒక ఛాన్స్ అంటూ జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తోట రాజారమేష్ మాట్లాడుతూ సభను విజయవంతం చేయాలన్నారు. పొత్తు ఖరారైన తర్వాత నిర్వహించనున్న తొలి బహిరంగ సభ చరిత్రలో నిలిచి పోయేలా చేస్తామన్నారు. బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నరసరావుపేట టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నాయకులు పెందుర్తి వెంకటేష్, దామచర్ల సత్య, ఘంటా గౌతమ్, పరుచూరి కృష్ణ తదితరులు స్థల పరిశీలన చేశారు.

నేడు ప్రయాణమెలా?

- పల్లెవెలుగు సర్వీసులన్నీ సిద్ధం సభకు
- ఉమ్మడి జిల్లా నుంచి మేదరమెట్లకు 601 బస్సులు

గుంటూరు, మార్చి 9: బాపట్ల జిల్లా అద్దంకి నియోజకర్గం మేదరమెట్లలో ఆదివారం జరిగే వైసీపీ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులన్నీ బారులు తీరుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని డిపోల నుంచి 601 ఆర్టీసీ బస్సులను కేటాయించారు. ఈ పరిస్థితుల్లో ఆదివారం ప్రయాణ



కష్టాలు తప్పేలా లేవు. డిపోల్లోని సగంపైన బస్సులను సిద్ధం సభకు తరలించిన అధికారులు ప్రయాణికులను కష్టాలను గాలికి వదిలేశారు. డిపోల్లోని పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులను తరలిస్తున్నారు. విభజిత గుంటూరు జిల్లా ఐదు డిపోల నుంచి 193(గుంటూరు-1 డిపో 64, గుంటూరు-2 డిపో 44, తెనాలి 40, మంగళగిరి 23, పొ న్నూరు 22), పల్నాడులోని ఆరు డిపోల నుంచి 264, బాప ట్లలోని మూడు డిపోల నుంచి 144 బస్సులను వైసీపీ సభ కు తరలిస్తున్నారు. మంగళగిరి డిపోలో పల్లెవెలుగు సర్వీసులు ఉన్నవే 24 అందులో 23 సర్వీసులు సిద్ధం సభకు కేటాయించేశారు. గుంటూరు-1 డిపోలో 65 పల్లెవెలుగు సర్వీసులుండగా అందులో 64 బస్సులు తరలించారు. డిపోల్లో అసలే డొక్కు బస్సులు కాగా అరకొరగా ఉన్న మంచి కండిషన్ బస్సులను మేదరమెట్లకు జనాన్ని తరలించేందుకు కేటాయించారు. శనివారం సాయంత్రం నుంచే బస్సులను కేటాయించిన ప్రాంతాలకు తరలించారు.

గుడారాల భక్తులకు కష్టాలే..

గుంటూరు సమీపంలోని గోరంట్లలో గుడారాల పండుగ ఆదివారంతో ముగుస్తుంది. ఈ క్రమంలో గుంటూరు నుంచి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండనున్నది. ఉన్న బస్సులే సరిపోని పరిస్థితి నెలకొంటే ఇక బస్సులన్నీ మేదరమెట్లకు తరలిస్తే భక్తుల రాకపోకల పరిస్థితిపై ఆర్టీసీ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు లేని పరిస్థితుల్లో లక్షల్లో ఉన్న భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

జన సమీకరణకు టార్గెట్లు..

మేదరమెట్ల సభకు వలంటీర్లకు కూడా టార్గెట్లు పెట్టారు. గుంటూరు నగర పరిధిలోని ఒక్కో డివిజన్‌కు ఐదు బస్సులపైనే కేటాయించారు. ఆ బస్సులను ప్రజలతో నింపాల్సిన బాధ్యతను పార్టీ నేతలతో పాటు వలంటీర్లకు కూడా కేటాయించినట్లు తెలిసింది.



- కన్నుల పండువగా కల్యాణోత్సవాలు
- భక్తులతో కిటకిటలాడిన అమరేశ్వరాలయం, కాకాని మల్లన్న సన్నిధిలు
- నేడు అమరావతిలో దివ్య రథోత్సవం

అమరేశ్వరుని కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, అర్చకులు



చిలుక, నంది, మిద్దె వాహనాలపై స్వామివార్ల గ్రామోత్సవం

అమరావతి, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినం శుక్రవారం రాత్రి లింగోద్భవ అభిషేకాల అనంతరం అమరావతి అమరేశ్వరస్వామి, పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి కల్యాణోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు స్వామివార్ల కల్యాణాలను తిలకించి పరవశం పొందారు. ప్రత్యేక అలంకరణలతో స్వామి, అమ్మవార్లను అలంకరించి వేదికపైకి తీసుకురాగా వేదపండితుల మంత్రోశ్చరణలు.. మంగళవాయిద్యాలు.. భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణోత్సవాలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అమరావతి ఆలయంలో మహాశివరాత్రి జాగరణ చేసిన భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు. రాత్రి రెండు గంటలకు ఎదురుకోల ఉత్సవం అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన పీఠంపై అధిష్ఠించారు. కల్యాణోత్సవం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచింది. కల్యాణ వాఖ్యాతలుగా నాగేశ్వరశర్మ, మాచిరాజు వేణుగోపాల్ వ్యవహరించారు. నూతన దంపతులైన బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి వార్లను శనివారం ఉదయం చిలుక, నంది, మిద్దెరథ వాహనాలపై గ్రామోత్సవం నిర్వహించా రు. వాహనాలను పూలతో అలంకరించి స్వామివార్లను ప్రతిష్ఠించి సేవకులు గ్రామోత్సవం చేయించారు. సాయంత్రం కీలుగుర్రం సేవ జరిగింది. అమరావతిలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు స్వామివార్ల దివ్యరథోత్సవం జరుగు తుందని ఈవో వేమూరి గోపి తెలిపారు. 170 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ బ్రహ్మం తెలిపారు.

పెదకాకాని: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాకాని దేవస్థానంలో మల్లేశ్వరస్వామి, భ్రమరాంబ అమ్మవార్ల కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఉపకమిషనరు, కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు గజ్జల సుబ్బాయమ్మ, కొమ్మూరి శివరత్నాలు, తోట రవీంద్ర, కారంకి నాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరావు, గుమశ్ర వెంకటరావు, చీడిపూడి అరుణ, పాలడుగు వెంకటేశ్వరరావు, మందాళ జ్యోతి, కాట్రోతు పార్వతి తదితరులు ఉన్నారు.





మల్లేశ్వరస్వామి, భ్రమరాంబ అమ్మవార్ల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, వీక్షిస్తున్న భక్తులు

శ్రద్ధాంజలి



జననం 27-02-1975

మరణం 23-02-2024

శ్రీ కర్నాటి సైదారావు

టీడీపీ గుంటూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి

మహోన్నత వ్యక్తిత్వంతో ఎందరో అభిమానులను సంపాదించుకుని ఆప్యాయత, అనురాగాలు మాకు పంచి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి అకాల మరణం చెంది మా నుండి దూరమై, మమ్మల్ని దుఃఖ సాగరాల్లో ముంచి అనంతలోకాలకు వెళ్లిన మా మేనమామ శ్రీ కర్నాటి సైదారావు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

తల్లి, తండ్రి : కర్నాటి నరసింహారావు (లేటు) - పద్మావతి

తమ్ముడు -మరదలు : కర్నాటి లక్ష్మయ్య - రజిని
చెల్లెలు - బావ : వున్నం రామలక్ష్మయ్య - లక్ష్మి
తమ్ముడు - మరదలు : పంగులూరి అంజయ్య - లక్ష్మి రాఘవమ్మ
మేనకోడలు - కొడుకు : మేడికొండ రాఘవేంద్రరావు - పావని

కొడుకులు : రాణాచౌదరి - చిన్మయ్ - సాయిప్రసన్నకుమార్- గౌతమ్ కిషోర్
మేనకోడళ్లు : సౌజన్య - రాధిక
మనుమరాళ్లు : బాల అక్షర - తన్వికశ్రీఆద్య

పెదకర్మ వైకుంఠ సమారాధన : ది 10-03-2024, పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, కాకానివారిపాలెంలోని మా స్వగృహమునందు కావున తెలియపరచడమైనది. కర్నాటి లక్ష్మయ్య, వున్నం రామలక్ష్మయ్య, సెల్. 9849929390

RK ADS - 9000852679



ఆస్కార్ అవార్డు అందుకున్న గీత రచయిత చంద్రబోస్ శనివారం మంత్రి కొండా సురేఖతో కలసి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

మంచి విజయం అందించారు



'భీమ' చిత్రాన్ని ఆదరించి ఇంత మంచి విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇంత మంచి కథను నా దగ్గరకు తెచ్చి, సినిమాను అద్భుతంగా తీసిన దర్శకుడు హర్షకు కృతజ్ఞతలు' అన్నారు హీరో గోపీచంద్. తను నటించిన 'భీమ' ఇటీవల విడుదలై విజయం సాధించిన నేపథ్యంలో శనివారం జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ 'సినిమాకు కావాల్సినదంతా సమకూర్చి ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించిన రాధామోహన్ గారికి, శ్రీధర్ గారికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు తప్పకుండా థియేటర్‌కు వెళ్లి చూడండి' అని కోరారు. గోపీచంద్‌తో 'పంతం' సినిమాతో ఏర్పడిన అనుబంధం అలాగే కొనసాగుతోందని నిర్మాత రాధామోహన్ చెప్పారు. ఎక్కడా రాజీపడకుండా తీశాం. సినిమా విజువల్స్ రిచ్‌నెస్ తెరపై కనిపిస్తాయి' అన్నారు రాధామోహన్. టీమ్ వర్క్‌కు నిదర్శనం ఈ విజయమని దర్శకుడు హర్ష చెప్పారు.

జూనియర్ ఎన్టీఆర్ నటన ఇష్టం



గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన మహిళా దినోత్సవానికి నటి రాధిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయం తరఫున ఆమెకు 2024 విశిష్ట మహిళా ప్రతిభ పురస్కారాన్ని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ తెలుగులో అగ్ర హీరోలైన అక్కినేని నాగేశ్వరరావు, శోభన్‌బాబు, చిరంజీవితో ఎక్కువ సినిమాలలో నటించానని ఆమె తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను చూస్తూ ఉంటానని, ఆయన నటన చాలా బాగుంటుందని కితాబిచ్చారు.

యూత్‌ను ఆకట్టుకుంటుంది

శ్రీవిష్ణు



యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించే బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్, సుప్రజ్, మేఘ లేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటించారు. విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే సినిమాలా అనిపిస్తోంది" అని అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ "కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమా ఇది" అని అన్నారు. మరో నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మాట్లాడుతూ "కథను నమ్మి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది" అని అన్నారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ "కొత్త వాళ్లతో ఇలాంటి సినిమా తీయడం ఓ మిరాకిల్. మాకు ఈ టైటిల్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న నిర్మాత దిల్ రాజుకు రుణపడి వుంటాం" అని అన్నారు.

ఆ రెండు విషయాలపై క్లారిటీగా ఉన్నాం



సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ కాంబినేషన్‌లో రూపొందిన 'వెయ్ దరువెయ్' చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడుతూ 'మా బేనర్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. దర్శకుడు నవీన్ రెడ్డి చెప్పిన కథ నచ్చింది. రెండు విషయాలపై క్లారిటీగా ఉండాలని ముందే అనుకున్నాం. అవేమిటంటే 35 రోజుల్లో సినిమాను పూర్తి చేయడం, యూనిట్ అంతా అనుకున్న సమయానికి సెట్‌లో ఉండేలా చూడడం. అలా ఓ పద్ధతి ప్రకారం షూటింగ్ పూర్తి చేశాం. దీని వల్ల నిర్మాణ వ్యయం తగ్గింది.' అన్నారు.

థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో



అర్జున్ అంబటి, చైతన్యరావు హీరోలుగా నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'. కిశోరి దాత్రక్ హీరోయిన్. రవిశంకర్ ప్రధాన పాత్ర పోషించారు. సతీశ్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ నిర్మించారు. ఈ చిత్రం టీజర్‌ను హీరో అల్లరి నరేశ్ విడుదల చేసి, సినిమా ఘన విజయం అందుకోవాలని ఆకాంక్షించారు. ఏప్రిల్ 12న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు నిర్మాత చెప్పారు. సంగీతం: పి. ఆర్, సినిమాటోగ్రఫీ: శేఖర్ పోచంపల్లి

వినోదం పంచే పెళ్లినాటి సిత్రాలు



లక్ష్మణ్, భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన చిత్రం 'సీతారాం సిత్రాలు'. డి. నాగశశిధర్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పార్థసారథి, డి. నాగేందర్‌రెడ్డి, కృష్ణ చంద్ర విజయభట్టు నిర్మించారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం కాన్సెప్ట్ ట్రైలర్‌ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. 'సీతారాం చిత్రాలు టైటిల్, ట్రైలర్ బాగున్నాయి' అని ఆయన యూనిట్‌ను అభినందించారు. పాత రోజుల్లో పెళ్లి వీసీఆర్ క్యాసెట్ నేపథ్యంలో సాగే కథతో వినోదాత్మకంగా తెరకెక్కించినట్లు దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: రుద్రకిరణ్. సినిమాటోగ్రఫీ: అరుణ్‌కుమార్.

దిక్సూచి DIKSUCHI

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(టీఎస్‌సీహెచ్‌ఈ)- ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(టీఎస్ ఐసెట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, అనుబంధ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షని వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తోంది. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష సిలబస్, మాక్ టెస్ట్‌ల వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

టీఎస్ ఐసెట్

అర్హత: ఎంబీఏలో ప్రవేశానికి ద్వితీయశ్రేణి మార్కులతో బీఏ/బీకాం/బీఎస్సీ/బీబీఏ/బీబీఎం/బీసీఏ/బీఈ/బీటెక్/బీఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి.

- ఎంసీఏలో ప్రవేశానికి మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు కనీసం 50 శాతం మార్కులతో బీసీఏ/బీఎస్సీ/బీకాం/బీఏ పూర్తిచేసి ఉండాలి.

టీఎస్ ఐసెట్ వివరాలు: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే ఇస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు. మొత్తం మార్కులు 200. ఈ పరీక్షలో మూడు సెక్షన్‌లు ఉంటాయి. అనలిటికల్ ఎబిలిటీ సెక్షన్‌లో డేటా సఫిషియెన్సీ నుంచి 20 ప్రశ్నలు, ప్రాబ్లం సాల్వింగ్ (సిరీస్, డేటా అనాలిసిస్, కోడింగ్ అండ్ డీకోడింగ్, డేట్, టైం, అరేంజ్‌మెంట్) అంశాల నుంచి 55 ప్రశ్నలు; మేథమెటిక్ ఎబిలిటీ సెక్షన్‌లో అర్థమెటికల్ ఎబిలిటీ నుంచి 35, ఆల్జీబ్రిక్ అండ్ జామెట్రికల్ ఎబిలిటీ నుంచి 30, స్టాటిస్టికల్ ఎబిలిటీ నుంచి 10 ప్రశ్నలు అడుగుతారు. కమ్యూనికేషన్ ఎబిలిటీ సెక్షన్‌లో మీనింగ్స్, సినోనిమ్స్-ఆంటోనిమ్స్, వర్బ్(టెన్స్-వాయిస్), ఫ్రేజల్ వర్బ్స్-ఇడియమ్స్, ఆర్టికల్స్-ప్రిపోజిషన్స్, కంప్యూటర్ టర్మినాలజీ, బిజినెస్ టర్మినాలజీ అంశాల నుంచి ఒక్కోదానిలో 5 ప్రశ్నలు, కాంప్రహెన్షన్ నుంచి 15 ప్రశ్నలు అడుగుతారు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 30
- **టీఎస్ ఐసెట్ తేదీలు:** జూన్ 4, 5
- **వెబ్‌సైట్:** https://icet.tsche.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ZzelUfKలో చదవండి.

నిట్ వరంగల్‌లో పీజీ, పీహెచ్‌డీ

వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్ వరంగల్)- ఎంబీఏ, ఎంటెక్(సెల్ఫ్ ఫైనాన్స్), పీహెచ్‌డీ జూలై సెషన్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్‌లు విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఆసక్తి గల అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

- **వెబ్‌సైట్:** www.nitw.ac.in



ఎంబీఏ

సంస్థ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(డీఓఎంఎస్) ఈ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తుంది. ఇది రెండేళ్ల వ్యవధి గల ఫుల్ టైమ్ ప్రోగ్రామ్. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొత్తం 77 సీట్లు ఉన్నాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 16

పీహెచ్‌డీ

ఫుల్ టైం, పార్ట్ టైం విధానాల్లో ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. మొత్తం 13 కేటగిరీల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తారు.

విభాగాలు: సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ స్టడీస్

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 3

ఎంటెక్(సెల్ఫ్ ఫైనాన్స్)

ఇది ఫుల్ టైమ్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. అకడమిక్ మెరిట్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు రిటెన్ టెస్ట్/ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.

విభాగాలు-స్పెషలైజేషన్‌లు:

- **సివిల్ ఇంజనీరింగ్:** ఇంజనీరింగ్ స్ట్రక్చర్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, జియో ఇన్ఫర్మాటిక్స్, జియో టెక్నికల్ ఇంజనీరింగ్, వాటర్ రిసోర్సెస్ ఇంజనీరింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్
- **ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్:** పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ డ్రైవ్స్, పవర్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్
- **ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ & కెమికల్ ఇంజనీరింగ్ (జాయింట్ కోర్సు):** కంట్రోల్ అండ్ ఆటోమేషన్
- **మెకానికల్ ఇంజనీరింగ్:** థర్మల్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంటిగ్రేటెడ్ మాన్యుఫాక్చరింగ్, మెషిన్ డిజైన్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్
- **ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్:** ఎంబెడెడ్ అండ్ మెషిన్ లెర్నింగ్ సిస్టమ్, వీఎల్ఎస్ఐ సిస్టమ్స్ డిజైన్, అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్
- **మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్:** మెటీరియల్స్ టెక్నాలజీ, వెల్డింగ్ టెక్నాలజీ అండ్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్
- **కెమికల్ ఇంజనీరింగ్:** కెమికల్ ఇంజనీరింగ్, సస్టయినబుల్ ఎనర్జీ జెనరేషన్ అండ్ స్టోరేజ్ టెక్నాలజీస్
- **కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్:** కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ
- బయోటెక్నాలజీ

దరఖాస్తు ఫీజు: రూ.1600

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 30

యోగాలో ఫౌండేషన్ కోర్సు

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వశాఖ న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండీఎన్ఐవై)- ఫౌండేషన్ కోర్స్ ఇన్ యోగా సైన్స్ ఫర్ వెల్‌నెస్(ఎఫ్‌సీవైఎస్‌డబ్ల్యూ)'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సు వ్యవధి రెండు నెలలు. ఇది వీకెండ్ కోర్సు. దీనిని ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుంచి తరగతులు ప్రారంభమౌతాయి. వారాంతాల్లో ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయి. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. కనీసం పదిహేనేళ్లు నిండిన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.



- **కోర్సు ఫీజు:** రూ.2,500
- **రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.250
- **సర్టిఫికేషన్ ఫీజు:** రూ.250
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 26
- **వెబ్‌సైట్:** www.yogamdniy.nic.in

బిట్స్ పిలానీలో హయ్యర్ డిగ్రీ

పిలానీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్)- హయ్యర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్, గోవా, పిలానీ క్యాంపస్‌లలో ఎంఈ ప్రోగ్రామ్‌లు; గోవా మినహా అన్ని క్యాంపస్‌లలో ఎంఫార్మసీ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఏడాదికి రెండు చొప్పున నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్‌ను అనుసరించి గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారు అడ్మిషన్ టెస్ట్ రాయనవసరం లేదు. ఈ రెండు కేటగిరీలవారికి సమానంగా సీట్లు కేటాయించారు. రెంటికీ కటాఫ్ స్కోర్ వివరాలను అడ్మిషన్ కమిటీ ప్రకటిస్తుంది.



ఎంఈ విభాగాలు: బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్), కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, డిజైన్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, మాన్యుఫాక్చరింగ్ సిస్టమ్స్, మెకానికల్ ఇంజనీరింగ్, మైక్రో ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్

ఎంఫార్మసీ విభాగాలు: ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మాస్యూటిక్స్, ఫార్మకాలజీ

అర్హత వివరాలు: ఎంఈ, ఎంఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంబంధిత ఇంజనీరింగ్/ఫార్మసీ విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ఆఫ్ బిట్స్ లేదా తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

ఎంపిక: ఎంఈ(సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ మినహా), ఎంఫార్మసీ సీట్లను బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ లేదా గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు. గేట్ 2024/2023/2022, జీప్యాట్ 2024/2023/2022 స్కోర్లను పరిగణనలోకి తీసుకొంటారు. ఎంఈ(సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్) సీట్లను పూర్తిగా బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు.

బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్: దీనిని ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో రెండు టెస్ట్‌లు ఉంటాయి. మొదటి టెస్ట్‌ను అభ్యర్థులందరూ తప్పనిసరిగా రాయాలి. రెండో టెస్ట్ అభ్యర్థి ఎంచుకున్న స్ట్రీమ్ మేరకు ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు కేటాయించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

మొదటి టెస్ట్: పరీక్ష సమయం 45 నిమిషాలు. ఇందులో మొత్తం 30 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. కోర్ మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ అండ్ రీజనింగ్ అంశాల నుంచి ఒక్కోదానిలో 15 ప్రశ్నలు అడుగుతారు.

రెండో టెస్ట్: పరీక్ష సమయం 105 నిమిషాలు. ఇందులో మొత్తం 70 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఎంఈ (సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్), ఎంఈ(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్) ప్రోగ్రామ్‌లకు నిర్వహించే ఎగ్జామ్‌లో 50 ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం గంట. విభాగాలకు నిర్దేశించిన సిలబస్‌ను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ఫైనాన్షియల్ అసిస్టెన్స్: గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు నెలకు రూ.13,400లు చొప్పున ట్యూషన్ ఫీజులో రాయితీ ఇస్తారు. బిట్స్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు నెలకు రూ.13,400ల స్టయిపెండ్ ఇస్తారు. అభ్యర్థులందరూ వారానికి ఎనిమిది నుంచి పది గంటలసేపు అకడమిక్ వర్క్ చేయాల్సి ఉంటుంది.

- **దరఖాస్తు ఫీజు:** బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ రాసేవారికి రూ.3,400; గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారికి రూ.1000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 19
- **తరగతులు ప్రారంభం:** ఆగస్టు 2 నుంచి
- **వెబ్‌సైట్:** www.bitsadmission.com/hd







అమరావతిని రక్షించుకోవటం అందరి బాధ్యత

● 1544వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళన



వెంకటపాలెం శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మార్చి 9: తాయిలాలు ఇచ్చి మరలా అందలం ఎక్కాలని సీఎం జగన్‌రెడ్డి చూస్తున్నారని, ఆదమరిచిస్తే మన బిడ్డల భవిష్యత్ చేజేతులా నాశనం చేసుకున్నట్టే నని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు రాష్ట్ర ప్రజలకు విన్నవించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1544వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు ధర్నా శిబిరాల నుంచి మాట్లాడారు. అమరావతిని నిర్వీర్యంతో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించటం లేదన్నారు. అమరావతి నుంచి వచ్చే లక్షల కోట్ల సంపదను సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కల ఆటతో రాష్ట్రానికి లభించకుండా చేశాడన్నారు. న్యాయం ధర్మ తమ వైపు ఉందన్నారు. అందుకే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అమరావతిని అభివృద్ధి చేయాలని తీర్పు చెప్పిందన్నారు. సీఎం జగన్‌రెడ్డి సొంత ప్రయోజనాల కోసం విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించాడన్నారు. వెంటనే మూడు ముక్కలాటను వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాలు మూడు రాజధానులకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగాయి.

WANTED
★ OT Technicians
★ OT Helpers
★ OT Scrub Nurses
★ Anesthesia Technicians
★ ICU experience Duty Doctors
★ Cathlab Scrub Nurses
Share resumes on:
SRESHTA HOSPITALS
9488223333



శ్రీ త్రికోటేశ్వరస్వామికి జలం, పాలు, పెరుగు, తేనె, పసుపు, కుంకుమ, విభూది, ఫలాలతో అభిషేకం చేస్తున్న దృశ్యం. అనంతరం శ్రీ త్రికోటేశ్వర స్వామికి విశేష అలంకారం



అభిషేకం.. నేత్రపర్వం

● కన్నుల పండువగా శ్రీ త్రికోటేశ్వర స్వామికి లింగోద్భవ అభిషేకాలు

కోటప్పకొండ(నరసరావుపేట) మార్చి9: మహా శివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామికి శుక్రవారం అర్ధ రాత్రి 12 గంటలకు లింగోద్భవ విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు కన్నుల పండువగాగా జరిగాయి. పాలు, పెరుగు, నెయ్యి, పంచదార, ఎండుఫలాలు, విభూది, తేనె, పండ్ల రసాలు వివిధ ద్రవ్యాలతో స్వామికి లింగోద్భవ అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అభిషేకాల అనంతరం ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమర్పించిన పట్టు వస్త్రాలను స్వామికి అలంకరించారు. ఆలయ ట్రస్టీ మల్రాజు రామకృష్ణ కొండలరావు, ఈవో జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోటప్పకొండ తిరునాళ్ళ

● విజయవంతంగా ముగిసిన ఉత్సవాలు

శ్రీ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళ అంగరంగ వైభవంగా జరిగింది. తిరునాళ్ళలో 21 భారీ విద్యుత్ ప్రభల వెలుగు జిలుగులు యాత్రికులకు కనువిందు చేశాయి. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం తెల్లవారు జాము వరకు తిరునాళ్ళ నేత్రపర్వంగా సాగింది. ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా కోటయ్య స్వామి ఆశీస్సులతో ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. ప్రభలపై నృత్యాలు ప్రదర్శనలు యాత్రికులను అలరించాయి. నాదెండ్ల మండలం అప్పాపురం, అవిశాయపాలెం, చిలకలూరిపేట మండలం పురుషోత్తపట్నం, కావూరు, కోమటినేనివారి పాలెం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల, గోవిందాపురం, బొప్పూడి, నరసరావుపేట మండలం కాకాని, ఉప్పలపాడు, చింతలపాలెం. గురవాయపాలెం, చింతలపాలెం గ్రామాల నుంచి భారీ విద్యుత్ ప్రభలు కొండలో కొలువు దీరాయి. సాధారణ ప్రభలు అధిక సంఖ్యలో తరలివచ్చాయి. పోటాపోటీగా ప్రభలను నిర్మించారు. విద్యుత్ అలంకరణలు కూడా విశేషంగా యాత్రికులను ఆకట్టుకున్నాయి. పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

వన్‌వే ట్రాఫిక్ కష్టాలను తీర్చింది..

ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసు శాఖ సక్సెస్ అయింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈసారి ట్రాఫిక్ గంటల కొద్దీ స్తంభించలేదు. వినుకొండ, యలయందల రహదారుల్లో స్వల్పంగా ట్రాఫిక్ సమస్యలు నెలకొన్నాయి. ఘాట్ రోడ్డులో అప్పుడప్పుడు ట్రాఫిక్ నిలిచిపోయింది. వీవీపీలకు ఏర్పాటు చేసిన బస్సు ఘాట్ రోడ్డులో బ్రేక్ డౌన్ కావడంతో రాత్రి బస్సులు నిలిచిపోయి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వన్‌వే ఏర్పాటు మంచి ఫలితాన్ని ఇచ్చింది. ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు తీసుకున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిర్ణయాలు ఫలించాయి.



విద్యుత్ చార్జీల భారాన్ని తెలిపే ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నరేంద్రకుమార్

వైసీపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు

● ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, మార్చి9: వైసీపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయం జరిగిన విలేకర్ల సమావేశంలో నరేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విద్యుత్ చార్జీలపై ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతున్నారన్ని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు నానా హడావుడి చేసిన జగన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని చార్జీలు తగ్గిస్తామంటూ మోసపూరిత హామీలు ఇచ్చారన్నారు. గెలిచిన తర్వాత 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌రెడ్డిదేనన్నారు. కొత్తగా స్మార్ట్ మీటర్ల పేరుతో రైతుల నుంచి కోట్లాది రూపాయిలు లూటీ చేయటానికి వైసీపీ ప్రభుత్వం పూనుకుందని దుయ్యబట్టారు. పక్క రాష్ట్రాలో 18 వేలు విలువ చేసే స్మార్ట్ మీటర్ మనరాష్ట్రంలో మాత్రం రూ.30 వేలకు రైతులకు అంటకడుతున్నారన్ని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంలో కమిషన్ల రూపంలో రూ.12 వేల కోట్ల రైతుల ధనం అక్రమార్కుల జేబులోకి వెళుతుందన్ని ఆరోపించారు. ఒక పొన్నూరు నియోజకవర్గంలోనే గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజల నుంచి రూ.33 కోట్లు ఒక విద్యుత్ చార్జీల రూపంలోనే అధనంగా వసూళ్లు చేసిందన్ని ఆరోపించారు. విద్యుత్ వినియోగానికి ముడిపెట్టి పొన్నూరు నియోజకవర్గంలో 7 వేల పెన్షన్లను తొలగించారన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తొలిసారి ఓటు హక్కు పొందిన యువతీ, యువకులతో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లెను టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 9: తీరప్రాంతంలోని యువతీ, యువకులకు రేపల్లెను టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం ఎంసీఏ హాలులో నియోజకవర్గంలోని తొలి ఓటర్లతో టీపీడబ్ల్యూ ఐటీడీపీ, ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అనగాని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్ర దేశ్‌లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు యువతీ, యు వకుల కోసం వేలాది ఐటీ కంపెనీలను తెచ్చి ఉద్యోగాలు కల్పించారన్నారు. చంద్రబాబు హయాంలో చదువుకున్న విద్యార్థులే నేడు దేశదేశాల్లో తెలుగువాడి కీర్తిని పెంపొందిం చేలా ఎదుగుతున్నారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014నుంచి 2019వరకు రాజధాని నిర్మాణం కోసం రూ.లక్షల కోట్లతో భవనాలు నిర్మిస్తే కక్షపూరితంగా వాటిని నెలకొల్పకుండా జగన్ అడ్డుకున్నారన్నారు. వందలాది ఐటీ కంపెనీల ను ఏపీకి తెస్తే వారిని తరిమికొట్టే దాకా జగన్ నిద్రపోలేదన్నారు. జగన్ రూ.11లక్షల కోట్ల అప్పులు చేసి మూడుతరా ల అభివృద్ధిని వెనక్కి నెట్టారన్నారు. రేపల్లె నియోజకవర్గం లో 24సంవత్సరాల లోపు ఉన్న 19వేలమంది యువతీ, యు వకుల ఓట్లు ఉన్నాయని, రానున్న ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం టీడీపీని బలపరిచేలా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తమ ను బలపరిస్తే యువత ఉద్యోగ అవకాశాల కోసం పక్క రా ష్ట్రాలకు వెళ్ళకుండా, ఉన్నతవిద్యకు మన రాష్ట్రంలోనే అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. రేపల్లె ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో టీపీడబ్ల్యూ స్టేట్ జనరల్ సెక్రటరీ కొండ య్యచౌదరి, బాపట్ల పార్లమెంట్ టీపీడబ్ల్యూ సభ్యులు కల్యాణ్, కామరాజుగడ్డ హైమా, వీరవల్లి శివరామకృష్ణ, నాగబాబు, రామారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా ఏడుకొండలు, తెలుగుయువత అధ్యక్షుడు కొలసానిరాము పాల్గొన్నారు.

పరిశుద్ధంగా జీవించాలి



క్రీస్తు గీతాలను ఆలపిస్తున్న పాస్టర్లు రాజు, రమేష్, ఫ్రైడిపాల్, జాన్‌వేస్లీ, గుడారాల పండుగకు హాజరైన విశ్వాసులు



● పాస్టర్ సాగర్ సందేశం

● నేటితో ముగియనున్న గుడారాల పండుగ

గుంటూరు(తూర్పు), మార్చి9: ప్రతి మనుష్యుడు పరిశుద్ధంగా జీవించాలని తిరుపతి నుంచి వచ్చిన పాస్టర్ సాగర్ సందేశమిచ్చారు. గోరంట్ల సమీపంలో జరుగుతున్న 47వ అంతర్జాతీయ గుడారాల పండుగ మూడురోజైన శనివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది విశ్వాసుల పాల్గొన్నారు. ఉదయకాలపు ప్రార్థనలను గూడూరుకు చెందిన పాస్టర్ కాంతారావు ప్రారంభించగా, హోసన్నా పాస్టర్లు, సిస్టర్లు క్రీస్తుగీతాలను ఆలపించారు. అనంతరం పాస్టర్ సాగర్ మాట్లాడుతూ దేవునికి ఇష్టం లేని వాటిని తొలగించుము అని వాక్యోపదేశం చేశారు. ప్రభువు మహిమలు చేసేవాడు, అవసరమైన వాటిని సమకూర్చుతాడని, సంఘంగా కలిపి జీవించేటట్లు మహిమలు చేస్తాడని నంద్యాల నుంచి వచ్చిన పాస్టర్ అనిల్ సందేశమిచ్చారు. పరిశుద్ధాత్ముడిని ఏసయ్య దీవిస్తాడని కర్నూలుకు చెందిన పాస్టర్ ఫ్రైడిపాల్ వాక్యోపదేశం చేశారు. సాయంత్రపు ప్రార్థనలను కడప నుంచి వచ్చిన జాన్‌పాల్ ప్రారంభించగా బంధకాలు, శ్రమల నుంచి ప్రభువు మరిపించి సంతోషాలను ఉత్సాహాలను కలుగుజేయునని విజయవాడ నుంచి వచ్చిన పాస్టర్ రమేష్ సందేశమిచ్చారు. సమాధానం, స్వస్థత, రక్షణ ఏసుక్రీస్తు కలుగజేయునని ఒంగోలుకు చెందిన పాస్టర్ రాజు సందేశమిచ్చారు. నూతనమైన కృప అనే గీతాన్ని హోసన్నా పాస్టర్లు ఆలపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని, వైసీపీ నాయకులు జూపూడి ప్రభాకర్, డొక్కా మాణిక్యవరప్రసాదు హజరై ఆశీస్సులు పొందారు. గత మూడు రోజుల నుంచి జరుగుతున్న గుడారాల పండుగ ఆదివారం మధ్యాహ్నంతో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కోటయ్య స్వామి తిరునాళ్ల ఆదాయం రూ.1.63 కోట్లు

● గణనీయంగా తగ్గిన ఆదాయం


కోటప్పకొండ (నరసరావుపేట), మార్చి 9: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి తిరునాళ్లకు దేవస్థానానికి రూ.1,63,48,227 ఆదాయం లభించినట్లు ఆల య ఈవో జీ శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. గత ఏడాది కంటే రూ.10.19 లక్షలు ఆదాయం తగ్గింది. గత ఏడాది రూ.1,73,67,389 ఆదాయం వచ్చింది. దర్శ నం, అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.54.99 లక్షలు, హుండీల ద్వారా రూ. 70.53 లక్షలు, ప్రసాదం విక్రయాల ద్వారా రూ.35.92 లక్షలు లభించిందని ఈవో వివరించారు. బంగారం 49 గ్రాములు, వెండి కానుకలు 506 గ్రాములు వచ్చా యన్నారు. దేవస్థానంలో ఈవో జీ శ్రీనివాసరెడ్డి, దేవదాయశాఖ అధికారులు శ్రీధర్‌రెడ్డి, మంజూష పర్యవేక్షణలో హుండీల లెక్కింపు జరిగింది. దేవస్థానం ఆదాయం గత ఏడాది కంటే గణనీయంగా తగ్గింది. తిరునాళ్ల ఆదాయం రూ.10.19 లక్షలు గత ఏడాది కంటే తగ్గడం గమనార్హం. అలాగే తలనీలాల ద్వారా వచ్చే ఆదాయం కూడా రూ.19.32 లక్షలు తగ్గింది. వెరసి దేవస్థానం ఆదా యం రూ.29.51 లక్షలు తగ్గినట్లు కార్యాలయ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఆదాయం తగ్గుదలకు రెవెన్యూశాఖ వేలాదిగా వీఐపీ పాసుల జారీ ప్రభావం పడిందని చెప్పవచ్చు. వీఐపీ పాసుల వలన సామాన్య భక్తులు స్వామి దర్శనం కోసం ఇక్కట్లు పడ్డారు. దేవస్థానం జారీ చేయాల్సిన వీఐపీ పాసుల జారీని రెవెన్యూ శాఖ తీసుకోవడంపై కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి.

అడ్డుకుంటే అంతం చేస్తాం..

● వైసీపీ నేతల బరితెగింపు

గురజాలటౌన్, మార్చి 9: అధికారంలో ఉన్నాం.. మమ్మల్ని అడ్డుకునే దమ్ముందా.. అడ్డుకోవాలని చూస్తే అంతం చేస్తాం.. అంటూ వైసీపీ బడా నేతలు ప్రజలపై విరుచుకుపడుతున్నారు.. దౌర్జన్యంగా మట్టి దోపిడి చేస్తూ ప్రశ్నించిన గ్రామస్తులపై దుర్భాషలకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.. ఈ ఉదంతం మండలంలోని పులిపాడులో జరిగింది. గ్రామంలోని దండివాగులోని మట్టిని జేసీబీలు, ట్రాక్టర్ల సాయంతో రాత్రి, పగలు తేడా లేకుండా అధికార పార్టీ నేతలు దోచేస్తున్నారు. ఈ మట్టిని లేఅవుట్లకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రక్కుకు రూ.వెయ్యి దాకా వసూలు చేస్తున్నారు. వీరు చెరువును కూడా వదల్లేదు. చెరువు మట్టిని కూడా తరలిస్తున్నారు. పది రోజులుగా గ్రామంలో ఇదే తంతు నడుస్తోంది. కాగా శనివారం గ్రామస్తులు చెరువు వద్దకు చేరి అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ట్రాక్టర్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తే అంతం చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో చేసేదిలేక గ్రామస్తులు అక్కడ నుంచి వెనుదిరిగారు. రెవెన్యూ డివిజన్ కేంద్రానికి కేవలం ఆరు కి.మీ.ల దూరంలో ఈ మట్టి దందా జరుగుతున్నప్పటికీ అధికారులకు మాత్రం కనిపించడం లేదు. ఈ విషయంపై తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డిని వివరణ కోరగా.. అక్రమ మట్టి తరలింపు విషయం తమ దృష్టికి రాలేదన్నారు. దండివాగు, చెరువు ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దండివాగులో మట్టి తవ్వకాలు



ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుంది

● మహిళలు తమను తాము నమ్ముకోవాలి

● తెలుగు సినీ పరిశ్రమ నన్ను నటిగా నిలబెట్టింది

● సినీ నటి రాధిక శరత్ కుమార్ వెల్లడి

● ఏఎన్‌యూలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెదకాకాని, మార్చి 9: నేటి సమాజంలో గెలుపోటములు సహజమని, ఓటమి చాలా మందికి జీవిత పాఠాన్ని నేర్పుతుందని ప్రముఖ సినీనటి రాధిక శరత్‌కుమార్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాధికకు 2024 విశిష్ట మహిళ ప్రతిభా పురస్కారాన్ని వీసీ ఆచార్య రాజశేఖర్ అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ అంచనా వేసుకోవద్దని, తమపై నమ్మకం ఉంచుకోవాలన్నారు. జీవితంలో స్థిరపడాలనే భావన ఉన్నప్పుడు నిరంతరం శ్రమిస్తే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి నేను ఈ స్థితిలో నిలిచానని వెల్లడించారు. నేను చేసే వృత్తిని నమ్ముకున్నానని, ఆ వృత్తి నన్ను ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. పురుషుడు ఏదైతే సాధించలేడో అది మహిళలు సాధించి చూపించాలని అన్నారు. తెలుగు సినీ పరిశ్రమ తనను నటిగా నిలిపిందని తెలుగుతోపాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో ఎన్నో చిత్రాలలో తాను నటించానని పేర్కొన్నారు. తెలుగులో ఏఎన్‌ఆర్, శోభన్ బాబు, చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని ఆయన చిత్రాల్లో ఎక్కువగా చూస్తానని అన్నారు. తనను గుర్తించి విశిష్ట మహిళ ప్రతిభ పురస్కారాన్ని అందించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి సర్వదా రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో వర్సిటీ వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఓఎస్‌డీ ఆచార్య కె.సునీత, ప్రిన్సిపాల్స్ ఆచార్య సీహెచ్ స్వరూపారాణి, ఏ.ప్రమీల రాణి, పి.సిద్ధయ్య, ఈ.శ్రీనివాసరెడ్డి, కె.గంగాధర్ రావు, పి.జాన్సన్, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కేవీ శాంతిశ్రీ, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి, బాలికల వసతి గృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య వెంకటరత్నమ్మ, పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ జి.అనిత, యూజీసీ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ సత్య తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల స్థితిగతులను తెలుపుతూ ఆలోచింప చేశాయి.

వర్సిటీలో సినీనటి రాధికా శరత్‌కుమార్‌ను సత్కరిస్తున్న వీసీ రాజశేఖర్, అధ్యాపకులు



నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.33 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124,135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

⇒ తెనాలిలో RR ఫర్నీచర్ షాపు నందు పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత : 10th సంప్ర॥ సెల్ : 9966029044. AJG-184273

⇒ గుంటూరు, లక్ష్మీపురంలోని ప్రముఖ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. (Age : 18-27), Cont : 7093284689. MA-91

⇒ గుంటూరు సిటీ, నల్లపాడు ఆఫీసు నందు పనిచేయుటకు Tally, Excel లో అనుభవం గల వారు కావలెను. Cont : 9100347592. AJG-184681

⇒ గుంటూరు సిటీలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ కొరకు ఇన్సూరెన్స్ ఏజెంట్స్, విశ్రాంత ఉద్యోగులు (స్టేట్ & సెంట్రల్), RMP డాక్టర్స్, కాలేజ్ PRO'S మ్యారేజ్ బ్రోకర్స్, ఈవెంట్ ఆర్గనైజర్స్, గృహిణులు, స్టూడెంట్స్, వివిధ రంగాల మార్కెటింగ్‌వారు, జీతం లేదా కమీషన్. వెంటనే సంప్ర॥ 6281063695 SAAA-704

⇒ గుంటూరులోని ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలో అప్లికేషన్స్ కలెక్ట్ చేసుకొనుటకు మరియు ఆఫీసు నందు అసిస్టెంటుగా వర్క్ చేయుటకు 10వ తరగతి వరకు చదువుకున్న వివాహిత మహిళలు కావలెను. సెల్ : 75694 78729 AJB-1543

⇒ LADKART కంపెనీలో ఫీల్డ్ సూపర్‌వైజర్ & D2D వర్కర్స్ కావలెను. No.9542663667 AJQ-1723

⇒ Wanted CNC MILLING OPERATORS Exp 5 Yrs for Tool Room in Hyderabad Call : 9396239332 AJH-53502

⇒ LADKART కంపెనీ నందు Multi Position Vacancies కలవు. for Graduates, Non Graduates. Cell: 9542663667 AJH-53538

సర్వీసెస్

⇒ KENNELS : అన్ని రకముల డాగ్స్‌కు ట్రైనింగ్ ఇవ్వబడును. మీ ఇంటికి వచ్చి డి వార్మింగ్, వాక్సినేషన్ వేయబడును. డాగ్ ట్రైనర్, గుంటూరు. సంప్ర॥ +91 93908 45877 AJG-184537

EDUCATION

⇒ Distance Education : MBA, MCA, M.Sc, MA, MLisc, BLisc, BBA. BSc, B.Com, BA Online Classes or Pass Guaranteed, Last date March 30, Cont : 96426 56449, 9703116054. AJG-184684

⇒ షార్ట్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024. అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801, 73865 51911. NAM-462

SHARES

⇒ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్ & టెక్నికల్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont: 98851 35323. RK-1352

ఆయుర్వేదం

⇒ అంగస్తంభన లేకపోవటం, సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు మూలికాఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చు. డా.సిహెచ్.రామకృష్ణ. VJA. సెల్ : 84650 56299 AJB-1019

గోల్డ్ ఫైనాన్స్

⇒ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్, (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338 AJB-181893

లీకేజీ సమస్యలా?

⇒ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-184500

రియల్ ఎస్టేట్

⇒ గుంటూరు సిటీకి అతి సమీపంలో లాం గ్రామం నందు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర సువర్ణ కుటీర్ డెవలపర్స్ వారి 18వ CRDA అప్రూవుడ్ వెంచర్ చ.గ. 10,000 మాత్రమే. బ్యాంకు లోను, 20%+తో బై బ్యాక్ సౌకర్యం కలదు. సంప్ర॥ 88868 55355, 88863 55955 AJG-184754

⇒ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అగతవరప్పాడు, పెదకాకాని, కొప్పురావూరు, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ. సంప్ర॥ జన్మచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ఫోన్ : 73823 96677 SAAA-700

⇒ AP రాజధాని అమరావతి ముఖద్వారమైన పెద పరిమి ఊరుకి అతి సమీపంలో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. చ.గ. 9999/- సంప్ర॥ 99591 27008. AJG-184675

బిల్డింగ్ అమ్మకము

⇒ తెనాలి సంగం జాగర్లమూడిలో 156 చ.గ.లలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9949619655, 9292453773. AJG-184266

FLAT FOR SALE

⇒ తెనాలి, కొత్తపేట SBI కి దగ్గరలో వుడెన్ కబోర్డులు, షోకేసులతో 2BHK అపార్ట్‌మెంట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి: 9502612801. AJG-184683

⇒ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు, భగత్‌సింగ్ బొమ్మ దగ్గర, అగతవరప్పాడు, రెడీ టూ ఆక్యుపై 3BHK-2400 Sft, 2BHK - 1150 Sft, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకు, సంప్ర॥ 9490960449. AA-738

⇒ గుంటూరు, A.T. అగ్రహారం [illegible] (2008) [illegible] 1030 [illegible] 30 లక్షలు, సంప్ర॥ 9885 789 117, 9989 [illegible] AJG-184753

⇒ 3BHK Flats, 2100 sft, each floor one Flat at Guntur to Kakani Road, Opp. Omega Hospital, Beside A.S. Convention Road, Fully Finished, Ready to Move, Ph: 9246505033. AJG-184679

⇒ 2BHK 1130 sft west facing flat 1st floor with car parking at KCR Heights near SREE Convention inner ring road GNT, Cont: 83286 98913 GA-12098

కమర్షియల్

⇒ గుంటూరు జిన్నాటవర్ సెంటర్‌లోని ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్లో 20X20 ఆఫీస్ స్పేస్ ఖాళీగా ఉన్నది. అద్దెకు కావలసిన వారు సంప్రదించండి : 0863-2220092. AAA-8719

⇒ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలోని బిల్డింగ్ స్కూల్స్ / కాలేజి / హాస్టల్స్‌కు అనువైనది. అమ్మకం / అద్దెకు. సంప్ర॥ 9440220551, 85005 14024 AJG-184560

చెదల నివారణ

⇒ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 SAAA-702

బిల్డింగ్ డిమాలిష్

⇒ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449. AJG-184731

⇒ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. వెంటనే సంప్ర॥ 97032 90782, 9700442419 SAAA-703

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
[illegible]
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివి

సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01026
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ల	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నా యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



మెగా కంటి వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

బాపట్ల, మార్చి 9 : స్థానిక తెలుగుదేశ పార్టీ కార్యాలయం పక్కన టౌన్ హాలులో వేగేశన ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం, కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, టీడీపీ, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా సేవ చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారి సహకారంతో వేగేశన ఫౌండేషన్ ద్వారా సుమారు 323 మంది రోగులు రాగా వారిలో 182 మంది ఉచితంగా కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారన్నారు. వారందరికి కంటి ఆపరేషన్లు చేయించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. జనవరిలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 228 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేసినట్టు చెప్పారు.

ఎన్నికల విజ్ఞానం, ఓటర్లు చైతన్యంపై అవగాహన

బాపట్ల, మార్చి 9 : ఎన్నికల విజ్ఞానం ఓటర్లు చైతన్యంపై వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వర్లురెడ్డి విజ్ఞప్తి చేశారు. బాపట్ల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఎన్నికల విజ్ఞానం, చైతన్య కార్యక్రమాల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు, ప్రజాస్వామ్య, లౌకిక విధానం, సమసమాజం స్థాపనకై అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ప్రజాస్వామ్యానికి పంచప్రమాదాలైన ధనం, కులం, మతం, మద్యం, నేరస్థురాజకీయాలు ప్రభావితం చేస్తున్నాయన్నారు. ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకొని మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి జీవీ బ్రహ్మం, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, సాహితిభారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ, కె.శ్రీహరిరావు, జేవీ సుబ్రహ్మణ్యం, కె.రత్నరాజు, దగ్గుమళ్ళ సుబాషణరావు, సూర్యనారాయణగుప్తా, కోట సుబ్బారావు, బీఎల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జనవిజ్ఞానవేదిక రాష్ట్రనాయకుడు కోట వెంకటేశ్వర్లురెడ్డి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు

విద్యార్థులు రాజకీయాలలో కూడా రాణించాలి

● నెహ్రూ యువకేంద్రం గుంటూరు జిల్లా అధికారి కిరణ్మయిదేవిరెడ్డి

బాపట్ల, మార్చి 9 : విద్యార్థులు విద్యతోపాటు రాజకీయాలలో కూడా రాణించాలని నెహ్రూ యువకేంద్రం గుంటూరు జిల్లా యువ అధికారి కిరణ్మయిదేవిరెడ్డి అన్నారు. బాపట్ల ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జిల్లా స్థాయి యూత్ మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకసభ స్పీకర్ అధికారపక్షం, ప్రతిపక్షనాయకుల స్థానంలో కూర్చొని భారతదేశాభివృద్ధిపై ఉన్న సమస్యలలో భాగంగా న్యూ ఇండియా, న్యూ ఇనిసియేటివ్స్, నారిశక్తి, గరిబ్ కళ్యాణ్, ఎంపవరింగ్ గ్రాసారూట్ స్టోరీస్, స్పోర్ట్స్, ఇండియా సాఫ్ట్‌పవర్, పీఎం గతిశక్తి, ఓకల్ ఫర్ లోకల్, చిరుధాన్యాల ఉత్పత్తి, ఉపయోగాలు వంటి అంశాలపై విస్తృతంగా మాక్‌పార్లమెంట్‌లో చర్చించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా నారిశక్తి ఫిట్‌నెస్ రన్స్ పోటీలను నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ.హరిత, డాక్టర్ సివి.లక్ష్మీ, ఎంఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.కృష్ణకుమారి పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు

టీడీపీలో చేరిన తాజామొహిద్దీన్

కర్లపాలెం, మార్చి 9 : కర్లపాలెం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకుడు పఠాన్ తాజామొహిద్దీన్ శనివారం టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా, కరీముల్లాఖాన్, సయ్యద్‌రఫీ, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.



తాజామొహిద్దీన్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

వైభవంగా శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి రథోత్సవం



ముస్తాబైన రథం

బాపట్లరూరల్, మార్చి 9 : బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి రథోత్సవం శనివారం గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. ఆచారంగా వస్తున్న తాటిబద్దలతో 5 అంతస్తుల రథాన్ని ఏర్పాటు చేసి పూలతో అలంకరించి గ్రామంలో రథోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి రథోత్సవం గ్రామంలోకి చేరుకొని తిరిగి ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకుంటుంది. ఈ రథోత్సవంలో ప్రజాప్రతినిధులు పాల్గొని స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం అన్నసంతర్పణ ఆలయ ప్రాంగణంలో నిర్వహించటం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించటానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి పోటెత్తారు.



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలు

పాలన చేతకాని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



వైసీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

అమృతలూరు, మార్చి 9 : పాలన చేతకాని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. మండల పరిధిలోని యలవర్రులో శనివారం తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. జగన్మోహనరెడ్డి మీ గ్రామానికి ఏమైనా అభివృద్ధి చేశాడా అని ప్రజలను ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు పట్టిసీమ ద్వారా 5 సంవత్సరాలు సాగునీరు అందిస్తే ప్రస్తుత చేతగాని ముఖ్యమంత్రి మొక్కజొన్న, జొన్న పంటలకు నీరు అందించలేదని చెప్పారు. జగన్‌కు అభివృద్ధి ఆలోచన లేదని, కులాలను రెచ్చగొట్టే వ్యక్తి అని, నాసిరకం మద్యం ద్వారా పేదల రక్తం పీల్చుతున్న జలగ అని తెలిపారు. సొంత బాబాయిని హత్య చేయించిన ఘనుడు ముఖ్యమంత్రి అన్నారు. చంద్రబాబునాయుడు ప్రతి ఇంటా చదువుకునే పిల్లలందరికి అమ్మఒడి వర్తింపచేస్తారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు 1500 జమ చేయడం జరుగుతుందని, మూడు ఉచిత సిలిండర్లులతోపాటు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశంలో జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, జిల్లా కార్యదర్శి అనూరాధ, పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, యలవర్తి బ్రహ్మానందం, గొట్టిపాటి గంగాధర్, శరణుగిరి, మల్లంపాటి రాధాకృష్ణ, యలవర్తి శ్రీనివాసరావు, రామకృష్ణ, అశోక్, మ్యాథ్యూస్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

80 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

అమృతలూరు, మార్చి 9 : తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని యలవర్రు గ్రామానికి చెందిన 80 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వీరిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లంపాటి రాధాకృష్ణమూర్తి, యలవర్తిశ్రీనివాసరావు, మ్యాథ్యూస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రేపు కూచిపూడిలో ఎన్నికల ప్రచారం

అమృతలూరు, మార్చి 9 : మండల పరిధిలోని కూచిపూడిలో సోమవారం తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు జరిగే కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని పార్టీ నాయకులు యలవర్తి బ్రహ్మానందం తెలిపారు.

కార్యకర్తను పరామర్శించిన ఆనందబాబు

వేమూరు, మార్చి 9 : మండలంలోని బలిజేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దొప్పలపూడి నాని రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరులోని జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు నానీని పరామర్శించారు. చికిత్స విషయమై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

భవన నిర్మాణ కార్మికుల కోసం ఏఐటీయూసీ పోరాటం

బాపట్ల టౌన్, మార్చి 9 : అనేక పోరాటాల ద్వారా ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మికు సంక్షేమం కొరకు రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయటం జరిగిందని ఏఐటీయూసీ సంఘ నాయకులు శనివారం తెలిపారు. ఏఐటీయూసీ సంఘ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరకాలంలో సంక్షేమ బోర్డులో ఉన్న నిబంధనలు ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వాడుకోవటం జరిగిందని తెలిపారు. ఈ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి 35 వేల క్లైయిమ్‌లను పరిష్కరించి ఆదుకున్న పార్టీకే ఓటు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, జేబీ శ్రీధర్, సీనియర్ నాయకులు కంచర్ల యేసురత్నం, ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

రచ్చబండను ప్రారంభించిన నరేంద్రవర్మ

కర్లపాలెం, మార్చి 9 : మండలంలోని పెదపులుగువారిపాలెం చిలకల కాలనీలో టీడీపీ నాయకులు కోమట్ల బాలిరెడ్డి, కోమట్ల లక్ష్మారెడ్డి సహకారంతో నూతనంగా నిర్మాణం చేసిన రచ్చబండను టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ శనివారం ప్రారంభించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంగు సాంబశివారెడ్డి, కోమట్ల కృష్ణచలపతిరెడ్డి, పరిశా గోపిరెడ్డి, అక్కల వెంకటరెడ్డి, పులుగు సముద్రాలురెడ్డి, అక్కల రాజశేఖర్‌రెడ్డి, వి.శివారెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, కె.రామాంజనేయులురెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, తెలుగుదేశం పార్లమెంట్ నాయకులు నక్కల వెంకటస్వామి, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండను ప్రారంభిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

భజన, కోలాట బృందాల గురువులకు సన్మానం

బాపట్ల, మార్చి 9 : బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా 12 అఖండ జ్యోతులతో, అఖండ నామసంకీర్తనతో, నిత్యఅన్నదానం ఘనంగా జరిగాయి. శనివారం హిందుఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో భజన, కోలాటబృందాల గురువులను సమితిసభ్యులు దుశ్శాలువాలు, పూలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, పడమట చెంచయ్య, మరీదు వెంకటేశ్వరరావు, పడమట నాగమల్లేశ్వరరావు, మేకా కొండలురావు, పడమట విమల తదితరులు పాల్గొన్నారు.



భజన, కోలాట బృందాల గురువులను సన్మానిస్తున్న హిందుఐక్య కార్యాచరణ సమితి సభ్యులు

కర్లపాలెంలో నూతన ఓటర్లు నమోదు

కర్లపాలెం, మార్చి 9 : కర్లపాలెం పంచాయతీ పరిధిలో నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు టీడీపీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శనివారం కర్లపాలెంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా, చెన్నుపాటి హైమావతి, మస్తాన్‌బీ, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి, నాయకులు కుంచాల నాగిరెడ్డి, పఠాన్ కరీముల్లాఖాన్, సయ్యద్‌రఫీ, ఖాజా పాల్గొన్నారు.



కర్లపాలెంలో నూతన ఓటర్లను నమోదు చేస్తున్న పల్లం సరోజినీ

చింతాయపాలెంలో మురుగును తలపిస్తున్న తాగునీరు



మురికిగా ఉన్న రక్షిత మంచినీరు

కర్లపాలెం, మార్చి 9 : కర్లపాలెం మండలంలోని చింతాయపాలెం గ్రామప్రజలకు సరఫరా చేసే రక్షిత తాగునీరు మురికినీరును తలపిస్తున్నాయి. కనీసం తాగటానికి పనికిరాకపోయినా ఇంటి అవసరాలకు వాడుకోవటానికి సైతం పనికిరాకుండా బురదమయంగా ఉన్నాయి. మురికినీరు సరఫరా అవుతుండటంతో గ్రామస్తులు వ్యాధులు ప్రబలుతాయోమోనని ఆందోళన చెందుతున్నారు. అధికారయంత్రాంగం అప్రమత్తమై యుద్ధప్రాతిపదికన ప్రజలకు రక్షిత తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని చింతాయపాలెం పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.



బాలకోటేశ్వరునికి లింగోద్భవకాలాభిషేకం నిర్వహిస్తున్న అర్చక స్వాములు

బాలకోటేశ్వర స్వామికి లింగోద్భవ అభిషేకం

అమృతలూరు, మార్చి 9 : ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం గోవాడలోని శ్రీబాలకోటేశ్వర స్వామి వారికి శుక్రవారం అర్ధరాత్రి లింగోద్భవకాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహా రుద్రాభిషేకంతోపాటు, పంచ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు జరిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆలపాటి రమాదేవి దంపతులు శ్రీబాలకోటేశ్వర స్వామికి ఆలయ మర్యాదలతో స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎఫ్‌వో అమర్‌నాథ్, ఈవో అశోక్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ వెంకట శ్రీనివాసశర్మ, ఉప అర్చకుడు శ్రీధర్‌శర్మ నిర్వహించారు.

ఆలయం వద్ద కొనసాగిన భక్తుల రద్దీ

గోవాడ శ్రీబాలకోటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల భక్తుల రద్దీ కొనసాగింది. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాలు 5 రోజుల పాటు కొనసాగడం ఆనవాయితీగా ఉంది. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శనివారం తరలివచ్చారు. ధ్వజ స్తంభం వద్ద టెంకాయలు కొట్టి స్వామి వారికి మొక్కుబడులు చెల్లించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ దుకాణాల్లో పెద్ద సంఖ్యలో కొనుగోళ్లు జరిగాయి. బొమ్మల దుకాణాల్లో, గృహోపకరణాల కొనుగోలుకు మహిళలు శ్రద్ధ కనబరిచారు. పలు గ్రామాలకు చెందిన విద్యుత్ ప్రభలు కనక తప్పెట్లు, డిజె సౌండ్ సిస్టంతో వేకువజామున ఆలయానికి తరలివచ్చి ప్రదక్షిణలు చేశాయి.

కన్నుల పండువగా స్వామి వారి కల్యాణోత్సవం



సోమశేఖరస్వామి కళ్యాణం చేస్తున్న అర్చకులు

కొల్లూరు, మార్చి 9 : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భోళాశంకరుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. శైవ క్షేత్రాల్లో లింగోద్భవ కాల రుద్రాభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మండల పరిధిలోని కోటిపల్లి సోమశేఖరస్వామి దేవస్థానం, చిలుమూరు ఉభయ రామేశ్వర క్షేత్రం, కొల్లూరులోని అనంత భోగేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో స్వామి వారికి లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. కోటిపల్లి ఆలయంలో రాజామాణిక్యరావు సిద్ధార్థ మార్కండేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రుద్రాభిషేకం అనంతరం నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. పూజాది కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలకోటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠ



గ్రామోత్సవంలో ఉత్సవ మూర్తులు

భట్టిప్రోలు, మార్చి 9 : భట్టిప్రోలు గ్రామంలో ఉన్న శ్రీ కంచి కామాక్షి సమేత బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వార్ల ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామివార్ల ఉత్సవ మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ, రాత్రి శ్రీ గంగా కామాక్షి సమేత బాలకోటేశ్వరస్వామి శాంతి కల్యాణాన్ని కనుల పండువగా జరిపించారు. శనివారం ఉదయం కల్యాణమూర్తులైన స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అద్దేపల్లి గ్రామానికి చెందిన తిరువీధుల లక్ష్మీనరసింహం, సీతారావమ్మ జ్ఞాపకార్థం కుమారుడు తిరువీధుల వీరమోహనరావు - పద్మావతి ఉత్సవ విగ్రహాలు అందజేశారు. తిరువీధుల పవన్‌కుమార్ - శ్రీదివ్య దంపతులచే ఉత్సవ మూర్తులకు పూజా కార్యక్రమాలను వేద బ్రాహ్మణులు శ్రీరామచంద్రశర్మ శాస్త్రయుక్తంగా జరిపించారు. ఆదివారం దేవస్థానం ప్రాంగణంలో అన్న సమారాధన జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

వెల్లటూరులో స్వామివార్ల దివ్య రథోత్సవం...

మండలంలోని వెల్లటూరులో ఉన్న శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత అగస్త్యేశ్వరస్వామి, శ్రీ గంగాపార్వతీ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి త్రయాహ్నిక దీక్ష దివ్య కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బలిహరణ, జగజ్యోతి, ఎదురుకోలోత్సవం అనంతరం స్వామివార్ల కల్యాణ మహోత్సవం కనులపండువగా జరిపించారు. శనివారం సాయంత్రం కల్యాణమూర్తులైన స్వామివార్ల దివ్య రథోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు పర్యవేక్షణ గావించారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 9 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల రక్షణకు ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవీ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, గౌరవం పెరిగిందని ఆయన తెలిపారు. ఆస్థిలో మహిళలకు సమాన హక్కు ఇచ్చిన ఘనత, స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు, డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలకు స్వయం ఉపాధి టీడీపీ వల్లేనన్నారు. విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు టీడీపీ వచ్చిన తర్వాతే ఎక్కువగా దక్కాయని ఆమె గుర్తు చేశారు. అనంతరం పలువురి మహిళలను, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పొన్నూరి గౌరీ రామకుమారి, మద్ది పద్మజ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి స్వయం ఉపాధి అవకాశాలు

రేపల్లె, మార్చి 9 : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి కల్పనకు కృషి చేయనున్నట్లు ఎలీఫ్ నిపుణులు, ప్యూర్ మష్రూమ్ పరిశ్రమ యజమాని జ్యోష్నా తెలిపారు. స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో శనివారం ఎంసీపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎలీఫ్ నిపుణులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడవచ్చన్నారు. మహిళల కొరకు పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎలీఫ్ ఫ్యాషన్ డిజైన్‌లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీ కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల బాపారావు, పరుచూరు శ్రీనివాసరావు, రమేష్, సాయిప్రసాద్, హనుమంతరావు, సత్యప్రసాద్, చక్రపాణి పాల్గొన్నారు.



మహిళలకు సర్టిఫికెట్లను అందిస్తున్న ఎలీఫ్ ప్రతినిధులు

నేడు పోతుమర్రులో టీడీపీ, జనసేన ఎన్నికల ప్రచారం

వేమూరు, మార్చి 9 : మండలంలోని పోతుమర్రు గ్రామంలో ఆదివారం సాయంత్రం తెలుగుదేశం, జనసేన పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని నియోజకవర్గ స్థాయిలోని వివిధ విభాగాలకు చెందిన రెండు పార్టీల నేతలు హాజరవుతారని చెప్పారు. ఐదు మండలాల పరిధిలోని రెండు పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల పొత్తులు : అనురాధ

వేమూరు, మార్చి 9 : రాష్ట్ర ప్రయోజనాలు, సంక్షేమం కోసమే జనసేన నేత పవన్‌కళ్యాణ్ బీజేపీ, టీడీపీతో పొత్తు పెట్టుకున్నారని జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. శనివారం వేమూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీలతో బీజేపీ పొత్తు కలవడం శుభపరిణామమని పొత్తులో రానున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని ఆమె తెలియజేశారు. వేమూరు నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు అంటూ మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని, అదేవిధంగా డ్వాక్రా మహిళలను మరోసారి వంచించేందుకు ప్రయత్నిస్తున్నారని దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనురాధ తెలియజేశారు. సమావేశంలో చావలి ఎంపీటీసీ గాజుల నగేష్, ఎంపీటీసీ వెలివెల సుబ్రమణ్యం, సోమరౌతు బ్రహ్మం, మూల్పూరు రమేష్, పోతురాజు, తాడికొండ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



డాక్టర్ ప్రసాద్ చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ మోహన్, గోపాల్‌కృష్ణ తదితరులు

చెరుకుపల్లి, మార్చి 9 : తీరప్రాంతంలోని పేదలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంగా గుళ్ళపల్లిలోని శ్రీరామచంద్ర నర్సింగ్ హోమ్ ఏర్పాటు చేశామని డాక్టర్ కొడాలి మోహన్ అన్నారు. వైద్యశాల ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. వైద్యశాల వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ కొడాలి వరప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైద్యశాల సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. డాక్టర్ మోహన్ మే నెలలో వజ్రోత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు కొడాలి రజనీకాంత్, విజయలక్ష్మి, కీర్తిచంద్ర, వాసిరెడ్డి వన్య, ప్రముఖ పారిశ్రామికవేత్త కొడాలి గోపాలకృష్ణ, కొడాలి జీవన్ కుమార్, కొడాలి కిషోర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి సుధాకర్ రాజీనామా



యల్లమాటి సుధాకర్

వేమూరు, మార్చి 9 : బాపట్ల జిల్లా వైసీపీ సంయుక్త కార్యదర్శి యల్లమాటి సుధాకర్ శనివారం తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం ఆయన వేమూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఎంతగానో కష్టపడి పని చేశానని, ఎంత శ్రమించినా తనకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడినట్లు ఆవేదన వ్యక్తపరిచారు. తనకు జిల్లా స్థాయి పదవి ఇచ్చినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకుండా కొందరు పెత్తందారులైన నాయకులు జులం ప్రకటించే వారిని అన్నారు. త్వరలో మిత్రులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తెలియజేస్తామన్నారు.

శ్రీబాలకోటేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

రేపల్లె, మార్చి 9 : మండలంలోని శ్రీబాలకోటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ రూ.10 లక్షల 25 వేల 601 ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఈవో మేకా సాంబశివరావు, సర్పంచ్ లోయ బాబు నాంచారయ్య, కమిటీ సభ్యులు భూపతి కొండలు తదితరులు పాల్గొన్నారు.


దగ్ధమవుతున్న గడ్డివాములు

గడ్డి వాములు దగ్ధం

చినగంజాం, మార్చి 9: చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల శ్మశానవాటిక దగ్గరలో వేసిన రెండు గడ్డి వాములు దగ్ధమైన సంఘటన శనివారం వేకువజామున చోటుచేసుకుంది. సోపిరాల గ్రామానికి చెందిన దేశంశెట్టి కృష్ణమూర్తికి చెందిన రెండున్నర ఎకరాల గడ్డివాము, మొట్టు రామారావుకు చెందిన ఒకటిన్నర ఎకరాల గడ్డివాము అగ్నికి ఆహుతి అయ్యాయి. ముందుగా రామారావు గడ్డి వాముకి నిప్పు అంటుకోవడంతో చీరాల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేసినట్లు బాధితులు తెలిపారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చి, పక్కనే గ్రామానికి చెందిన పలువురి గడ్డివాములకు మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. గడ్డి మొత్తం అగ్నికి అహూతి కావడంతో రూ.80 వేలు నష్టం వాటిలినట్లు బాధితులు తెలిపారు. గడ్డివాములకు నిప్పు పెట్టినట్లుగా బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సహజ వనరులను పరిరక్షించాలి


మాట్లాడుతున్న కొల్లా రాజమోహన్

మార్టూరు, మార్చి 9: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరితో కార్పొరేట్ సంస్థలు సహజ వనరులను దోపిడీ చేస్తున్నాయని కృష్ణ, గోదావరి బేసిన్ సహజ వనరుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ అన్నారు. కార్పొరేట్ సంస్థల నుంచి సహజ వనరులను కాపాడుకోవడానికి ప్రజలందరూ ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. శనివారం మార్టూరులో కేజీ బేసిన్‌లోని గ్యాస్, చమురు నిక్షేపాలలో మన రాష్ట్ర వాటాకై ఉద్యమిద్దాం అనే విషయంపై విశ్రాంతి ఉద్యోగుల భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర నాయకుడు మహ్మద్ బాషా అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక స్వరూపాన్ని మార్చబోతున్నాయన్నారు. మన రాష్ట్రంలో ఉన్న చమురు నిక్షేపాలు, సహజ వనరులలో మనకు రావాల్సిన వాటా రావడం లేదన్నారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థలకు ఆయిల్ నిక్షేపాలను కేటాయించాలన్నారు. సమావేశంలో సీపీఐ నాయకుడు సీహెచ్ గంగయ్య, కాంగ్రెస్ నాయకుడు పేరం ప్రభాకర్, సీఐటీయూ నాయకులు బత్తుల హనుమంతరావు, పఠాన్ ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి


మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని, ఎంపీ మోపిదేవి

మేదరమెట్ల, మార్చి 9: నాలుగున్నర సంవత్సరాల పాలనలో సంక్షేమం, అభివృద్ధి సాధించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డిదేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం కొరిశపాడు మండలం పి.గుడిపాడు వద్ద ఆదివారం జరిగే సిద్ధం సభ వేదిక వద్ద మంత్రి రజిని, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కలిసినా జగన్‌మోహన్‌రెడ్డిని ఏమి చేయలేరని అన్నారు. 80 నుంచి 85 శాతం మంది ప్రజలకు ఏదోవిధంగా సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక ప్రతిపక్షాలు ఏవిధంగా ఏకమతున్నాయో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంటరమణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రూ.2.56 లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించినట్టు చెప్పారు. అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఆదివారం జరిగబోయే సిద్ధం సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసిల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వహించాలి


మాట్లాడుతున్న ఐజీ పాల్‌రాజు

మేదరమెట్ల, మార్చి 9: సిద్ధం సభకు సంబంధించి అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఐజీ పాల్‌రాజు తెలిపారు. శనివారం రాత్రి మేదరమెట్లలో ఆదివారం జరిగే సిద్ధం సభకు సంబంధించి ఎస్ఐ, ఆస్థాయి పైఅధికారులతో ఆయన బందోబస్తు ఏర్పాట్ల గురించి వివరించారు. సభా వేదిక, పార్కింగ్ ప్రదేశాలు, చెకింగ్ పాయింట్లు, తదితరచోట్ల విధుల గురించి వివరించారు. వాహనాలు దారిమళ్ళించే ప్రదేశాలలో వాహనదారులకు అర్థమయ్యేలా ఫ్లెక్సీలను ఏర్పాటుచేయాలన్నారు. ఆనంతరం అడ్మిన్ ఐజీ రవీంద్రనాథ్‌బాబు, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, గుంటూరు జిల్లా ఎస్పీ కుషార్ ద్యూడి, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తదితర అధికారులతో కలిసి సభా వేదిక, ర్యాంపు, తదితర ప్రదేశాలను పరిశీలించారు.

గుండెపోటుతో వీఆర్వో మృతి

మేదరమెట్ల, మార్చి 9: గుండెపోటుతో వీఆర్వో ఈమని సునీత(45) మృతి చెందారు. శనివారం పంగులూరు మండలం బోదవాడలోని ఆమె స్వగృహంలో గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీఆర్వో మృతదేహాన్ని కొరిశపాడు తహసీల్దార్ సుశీల, వీఆర్వోలు సందర్శించి నివాళులర్పించారు. ఆమె మండలంలోని రావినూతల వీఆర్వోగా పనిచేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంగోలు(కల్చరల్), మార్చి 9: అంతర్జాతీ య మహిళా దినోత్స వం సందర్భంగా ఒంగోలులోని మహిళాభ్యుదయ సమితి కా ర్యాలయం శక్తిసదన్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా స్థానిక శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఎముకల దారుఢ్యం, థైరాయిడ్, షుగర్, కాల్షియం తదితర పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు అందించి అవసరమైన మందులను అందజేశారు. అనంతరం సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా తమ కార్యాలయంలో ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టటం సంతోషంగా ఉందని, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎండ్లూరి జెరూషా జాస్మిన్, డాక్టర్ సరయు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకొని శనివారం ఏపీఎన్‌జీవో అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వ ర్యంలో స్థానిక బలరాంకాలనీలోని ఉషోదయ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు, చీర, జాకెట్, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా వృద్ధాశ్రమంలోని వృద్ధులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి సరుకులు అందించిన అనంతరం రానున్న రోజుల్లో కూడా అవసరమైన సహకారాన్ని అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి శరత్‌బాబు, ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ మాధవి, జిల్లా చైర్మన్ కోటేశ్వరమ్మ, జిల్లా కన్వీనర్ శిరీష, జ్యోతి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రాసంకు గిరాకీ

- ఎకరా వరి గడ్డీ రూ.7 వేలు


నూర్పిడి చేసిన గడ్డి మోపులతో వెళుతున్న ట్రాక్టర్


మిషన్‌తో నూర్పిడిచేసిన గడ్డి మోపులతో వెళుతున్న ట్రాక్టర్

చీరాల, మార్చి 9: ఈ ఏడాది ఎండుగడ్డికి గిరాకీ పెరిగింది. కొమ్మమూరు ఆయకట్టు పరిధిలోని మాగాణిలో వచ్చే వరిగడ్డి కొనుగోలుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు, పశుపోషకులు వస్తుంటారు. ఈఏడాది ఎక్కువగా మిషన్ కోతలతో నూర్పుడి జరగటంతో నాణ్యమైన గడ్డికి గిరాకీ పెరిగింది. ఎకరా రూ.7వేలు పలుకుతుందని చెప్తున్నారు. మిషన్‌తో నూర్పిడి జరిగిన గడ్డి అయితే ఒక వెయ్యి తక్కువకు వస్తుందని చెప్తున్నారు.

పశువులకు అందించే మేత పాళ్లలో వరిగడ్డికి అత్యంత ప్రాధాన్యత ఉంది. పచ్చిగడ్డి, దాణా, ఎండుగడ్డి సమపాళ్లలో పోషకులు తమ పశువులకు అందిస్తుంటారు. అందులో ప్రధానంగా పాలిచ్చే గేదెలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. వేసవిలో పచ్చిగడ్డి అందరికి దొరకదు. దీంతో ఎక్కువగా ఎండుగడ్డి, సొప్ప(ఎండబెట్టిన జొన్న, మొక్కజొన్న, శనగపొట్టు)ను వినియోగిస్తుంటారు. దీంతోపాటు అవసరమైనమేర దాణా, చిట్టు, తవుడు (నీటిలో కలపి కుడితిగా) ఇస్తుంటారు. తద్వారా పాలదిగుబడితో పాటు, వెన్నశాతం కూడా ఎక్కువగా వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే, ఈ ఏడాది వరిగడ్డి ధర చుక్కలు చూస్తుంది. ప్రధానంగా వరి కోతలు ఎక్కువగా మిషన్లతో జరిగాయి. మిషన్‌తో జరిపిన నూర్పిడికి, ఎద్దులు, లేదా ట్రాక్టర్లును తిప్పి జరిపిన నూర్పిడికి చాలా తేడా ఉంటుంది. వరిని ఈఏడాది ఎక్కువగా యంత్రాలతో కోసి, నూర్పిళ్లు చేశారు. ఎడ్లు, ట్రాక్టర్‌తో నూర్పిడిచేయగా వచ్చిన గడ్డికి డిమాండ్ పెరిగింది.

80వేల ఎకరాల్లో మాగాణి సాగయినా..

కొమ్మమూరు ఆయకట్టు పరిధిలో అధికారికంగా, అనధికారికంగా సుమారు 80వేల ఎకరాల్లో మాగాణి సాగుచేశారు. సింహభాగం కోతలు పూర్తయ్యాయి. కొందరు కుప్పలు వేశారు. ఎక్కువమంది నూర్పిళ్లుచేసి వచ్చిన ధాన్యం వచ్చినట్లే విక్రయిస్తున్నారు. మొత్తం మీద ఎక్కువ మంది మిషన్లతో కోత, నూర్పిళ్లు చేయించారు. మిషన్ల ద్వారా జరిగిన నూర్పిడితో వచ్చిన గడ్డిని పశువులు అంత ఇష్టంగా తినవని పోషకులు చెప్తున్నారు. దీంతో ఎక్కువమంది ట్రాక్టర్లతో నూర్పిడి చేసిన గడ్డిని కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు ఇష్టపడుతున్నారు. కొమ్మమూరు ఆయకట్టు పరిధిలోని 80వేల ఎకరాల్లో గడ్డి సింహభాగం ఆయా ప్రాంతాల స్థానిక పశుపోషకులు, రైతులు తమ ఎద్దులు, గేదెలకు వినియోగిస్తుంటారు. మిగిలిన గడ్డిని ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారికి విక్రయిస్తుంటారు.

భారంగా మారిన పశుపోషణ

ఏటికేటికి పశుపోషణ భారంగా మారుతోందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన పెట్టుబడులు, ధరలతో పోలిస్తే పాల ధర అంతగా పెరగటం లేదు. ఇంటింటికి తిరిగి లేదా హోటళ్లకు విక్రయించే వారికి కొంత పర్వాలేదు. కేవలం పాలకేంద్రాలకు పాలుపోసి ఉపాధి పొందుతున్నవారికి కష్టాలు తప్పటం లేదు. పాలల్లో వెన్న 8 శాతానికి తగ్గకుండా వస్తేనే ఖర్చులు వస్తాయని, ఆపైన కనీసం 9,10 శాతం వస్తేనే నాలుగు రూపాయలు మిగులుతాయి. లేదంటే చాకిరికి కూలీకూడా గిట్టుబాటు కాదంటున్నారు.

దంపతులపై దాడి


అపస్మారక స్థితిలో అంజమ్మ

- ఆందోళనకరంగా భార్య పరిస్థితి

యద్దనపూడి(మార్టూరు), మార్చి 9: దంపతులపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి యద్దనపూడి మండలంలోని పోలూరు గ్రామంలో చోటుచేసుకుంది. గాయపడిన భర్త కుంచనపల్లి బాబు, భార్య అంజమ్మలు గుంటూరులోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో అంజమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ దారుణానికి కారకుడైన కుంచనపల్లి సాంబశివరావు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

అందిన సమాచారం మేరకు.. బాధితులు, ఈ దారుణానికి ఒడిగట్టిన వ్యక్తి కుటుంబాల మధ్య బంధుత్వం కూడా ఉన్నట్లు తెలిసింది. బాధితులలో బాబు ఇంటి వద్ద చిల్లర దుకాణం నిర్వహిస్తుండగా, ఆయన భార్య అంజమ్మ పొలం పనులకు మహిళలను తీసుకువెళుతూ మేస్త్రీగా పనిచేస్తున్నారు. భార్యాభర్తలపై దాడిచేసిన సాంబశివరావు గతంలో ఆటోడ్రైవరుగా పనిచేయగా, ఆయన భార్య నాగలక్ష్మి అంజమ్మ ముఠాలో కూలీ పనులకు వెళుతుంటారు. భార్య నాగలక్ష్మిపై అనుమానం పెంచుకున్న సాంబశివరావు శుక్రవారం రాత్రి బాబు ఇంటికి వెళ్లి గొడవపడినట్లు తెలిసింది. ఈక్రమంలో వారి ఇంటి వద్ద ఉన్న చిన్న చాకు తీసుకొని తొలుత అంజమ్మ గొంతును కోయగా, అడ్డువచ్చిన భర్త బాబుపై కూడా దాడి చేశాడు. కేకలు విన్న ఇరుగుపొరుగువారితో పాటు స్థానిక మహిళా పోలీసు ఘటనా స్థలానికి చేరారు. అనంతరం బంధువులు గాయపడిన దంపతులను 108 వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడ నుంచి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం శనివారం ఉదయం గుంటూరులోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు.


గాయపడిన కుంచనపల్లి బాబు

బస్సులన్నీ సిద్ధంకే!

- అద్దంకి డిపో నుంచి 37 గురజాల మండలానికి కేటాయింపు
- అద్దంకి నియోజకవర్గానికి 400 ఆర్టీసీ కేటాయింపు


బస్సులు లేక ఖాళీగా ఉన్న అద్దంకి ఆర్టీసీ బస్టాండ్(ఫైల్)

అద్దంకి, మార్చి 9: సిద్ధం సభకు జనాన్ని తరలించేందుకు అద్దంకి నియోజకవర్గానికి 400 ఆర్టీసీ బస్సులు కేటాయించారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి జనాన్ని సిద్ధం సభ వద్దకు తీసుకువచ్చేందుకు ఇతర డిపోల నుంచి 400 బస్సులను కేటాయించారు. అద్దంకి డిపోలో 35 ఆర్టీసీ బస్సులు ఉండగా, హైదరాబాద్ నడిచే రెండు సూపర్‌లగ్జరీ బస్సులు మినహా మిగిలిన 33 ఆర్టీసీ బస్సులతో పాటు మరో నాలుగు అద్దె ఆర్టీసీ బస్సులను సిద్ధం సభకు జనాన్ని తరలించేందుకు కేటాయించారు. అద్దంకి డిపోకు చెందిన 37 బస్సులు గురజాల మండలానికి కేటాయించటంతో శనివారం రాత్రి బయలుదేరివెళ్ళాయి. దీంతో ఆదివారం ప్రయాణికులకు కష్టాలు తప్పవు. అద్దంకి డిపో పరిధిలో ఉన్న 19 ఆర్టీసీ అద్దె బస్సులు మాత్రం ఆయా రూట్లలో తిరగనున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా విజయవాడ, శ్రీశైలం నడిపే ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా సిద్ధం సభకు కేటాయించటంతో మరిన్ని కష్టాలు తప్పవని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

కాగా, శివరాత్రి సందర్భంగా అద్దంకి డిపో నుంచి శుక్రవారం కోటప్పకొండ, శ్రీశైలంలకు 30 బస్సులు నడపగా సుమారు రూ.8 లక్షల ఆదాయం వచ్చినట్లు డీఎం రామ్మోహనరావు తెలిపారు.

పగిలిన మంచినీటి పైప్‌లైన్.. నిలిచిన సరఫరా

మేదరమెట్ల, మార్చి 9: సిద్ధం సభ వద్ద రోడ్లు ఏర్పాటుతో పలు గ్రామాలకు మంచినీటి సరఫరాకు జాతీయ రహదారి వెంబడి వేసిన పైప్‌లైన్ శనివారం పగిలిపోయింది. దీంతో అద్దంకి మండలంలోని వెంకటాపురంతో పాటు పంగులూరు మండలంలోని పలు గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి మేదరమెట్ల మంచినీటి పథకం ద్వారా పంగులూరు మండలంలోని పలు గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతుంది. మంచినీటి సరఫరా నిలిచిపోవటంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వైసీపీని సాగనంపాలి


మాట్లాడుతున్న టీడీపీ మార్టూరు పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్దన్

మార్టూరు, మార్చి 9: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని వైసీపీ ప్రభుత్వానికి అంతిమ వీడ్కోలు పలకాలని టీడీపీ మార్టూరు పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్దన్ అన్నారు. శనివారం రాత్రి మార్టూరులోని కొణిదెన రోడ్డులోగల కోరీ గుంటల్లో 13వ బూత్ పరిధిలో పేజీ నేస్తం సమావేశం నిర్వహించారు. సమావేశానికి పార్టీ నాయకుడు తొండెపు ఆది నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనార్దన్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రతి ఓటరు పోలింగ్ బూత్ వరకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వం పతనానికి నాంది పలకాలన్నారు. గతంలో పది అడుగుల లోతులో నివాస గృహాల మధ్య ఇబ్బందులు పడుతున్న కోరీ గుంతలులో మెరక కోసం వేలాది ట్రక్కుల మట్టిని తోలి ప్రజల ఇబ్బందులను తీర్చిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషిని కాలనీవాసులు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేసింది, మైనారిటీలపై ఆదరణ, ప్రేమను, అభిమానాన్ని చూపించింది టీడీపీ నేనని చెప్పారు. చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను పేద కుటుంబాల అభివృద్ధికి ఏర్పాటు చేశారన్నారు.

కార్యక్రమంలో షేక్ రజాక్, కన్నెగంటి శ్రీనివాసరావు, తాటి నాగేశ్వరరావు, తొట్టెంపూడి భుజంగరావు, రావినేని శ్రీనివాసరావు, షేక్ ఫరూక్, గొట్టిపాటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆదిదేవుని నగరోత్సవం

ఒంగోలు(కల్చరల్), మార్చి 9: మహాశివరాత్రి సందర్భంగా ఒంగోలు నగరం కేశవస్వామిపేటలో ని శ్రీగంగా అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి నగరోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన రావణబ్రహ్మ వాహనం, నరనంది వాహనం మొదలైన వాటిపై నగరంలోని ఏనుగుచెట్టు, దక్షిణం బజార్, గాంధీరోడ్డు, కోర్టుసెంటర్, జయరాం థియేటర్ సెంటర్, రాజాపానగల్ రోడ్డు మొదలైన ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహిం చారు. కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి అధ్యక్షులు ఈదుపల్లి గురునాథరావు, ఈవో డి.రజ నీకుమారి, సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, ఈమని మదన్ మోహన్, ఉత్సవ ఉభయదాతలు దాసరి నారాయణరావు, త్రిపురం మల్లికార్జున, బేతంశెట్టి హరిబాబు, వీరాస్వామి, కారంశెట్టి శ్రీనివాసరావు పాల్గొనగా, అర్చకులు శంకరమంచి ప్రసాద శాస్త్రి, రామకృష్ణశాస్త్రి పూజలు నిర్వహించారు. స్థానిక మంగమూరు రోడ్డులోని శ్రీసత్యసాయిబాబా మందిరంలో కన్నుల పండుగగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరిగింది. ఈ సందర్భం గా శివలింగానికి సామూహిక అభిషేకం, అష్టోత్తర శతనామ పూజ, భజన మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ పురోహితులు వ్యామజాల ప్రసన్నకుమార్‌శర్మ యాజ్ఞీకంలో కల్యాణ క్రతువులు శాస్త్రోక్తంగా జరిగాయి.

కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు, సత్యసాయి ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


కాశీవిశ్వేశ్వరస్వామిని ఊరేగిస్తున్న ఆలయ ప్రతినిధులు


సంతపేటలో స్వామివారి కల్యాణోత్సవం



రామకోటేశ్వరస్వామి హుండీ లెక్కింపు

చినగంజాం, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో నిర్వహించిన తిరునాళ్లకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సోపిరాల లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి ఆలయంలో తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటుచేసిన హుండీని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. అభిషేకాలు, కుంకుమపూజలు ద్వారా రూ.2,11,200, క్యూఆర్ కోడ్ ద్వారా 15,088, హుండీ ద్వారా రూ. 5,30,982 వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ టీఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా రూ.7,57,270 ఆదాయం రాగా బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తుమ్మలపెంట సీతారామయ్య, టి.వెంకటస్వామి, నరహరి శ్రీనివాసరావు, పర్వతరెడ్డి నరేంద్రనాథ్, పి.శరభయ్య, నున్నా హరనాథ్‌బాబు, గుండ్రెడ్డి నరసింహారావు, అనుమాలశెట్టి శ్రీరామకృష్ణ, టి.చిన్నా, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వామివార్లను దర్శించుకొన్న ఏలూరి


ఎమ్మెల్యే ఏలూరిని సన్మానిస్తున్న బాలకోటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు

చినగంజాం, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోపిరాల గ్రామంలోని లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి ఆలయంలో, కొత్తపాలెం గ్రామంలోని బాలకోటేశ్వరస్వామి ఆలయాలలోని స్వామి వార్లను శుక్రవారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరు దేవాలయాల కమిటి చైర్మన్‌లు నల్లమోపు రామిరెడ్డి, డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, సభ్యులు ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

చీరాలటౌన్, మార్చి 9: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని సమసమాజ స్థాపనకు కృషిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోట వెంకటేశ్వరరెడ్డి, నాగవీర భద్రాచారి, సింహాద్రి యల్లమందారెడ్డి, రామారావు, మునీరుల్లా ఖాన్, బాలాజీ రెడ్డి, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శాంతి కల్యాణం


వివిధ రకాల పూలతో స్వామివారి అలంకరణ

చెరుకూరు(పర్చూరు), మార్చి 9: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీఅగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శాంతి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. 70 మంది దంపతులు స్వామివారి శాంతి కల్యాణంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి 12.15 గంటలకు స్వామివార్లకు లింగోద్భావ అభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ అర్చకులు ఎం.నాగయ్య నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చీరాల టికెట్ స్థానిక బీసీలకు కేటాయించాలి

చీరాల, మార్చి 9: చీరాల అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని పలువురు డిమాండ్ చేశారు. స్థానిక పేరాలగోలి సదాశివరావు కల్యాణ మండపంలో శనివారం కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు అధ్యక్షతన సభ జరిగింది. పలువురు మాట్లాడుతూ బీసీ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు పార్టీలు, పలు ప్రజాసంఘాలకు చెందిన ప్రతినిధులు సజ్జా వెంకటేశ్వరరావు, దేవరపల్లి బాబూరావు, అవ్వారు ముసలయ్య, వీరక సురేంద్ర, మాచర్ల మోహనరావు, దామర్ల శ్రీకృష్ణ, గుమ్మడి ఏసురత్నం, మోహన్‌కుమార్‌ధర్మా, పోతుల సురేష్, జూలియస్, పి.ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు నివాళి


నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, తదితరులు

గంగవరం(ఇంకొల్లు), మార్చి 9: మండలంలోని గంగవరం టీడీపీ మాజీ అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు బోడెంపూడి నాగేశ్వరరావుకు ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళులర్పించారు. గంగవరంలో ఆయన స్వగృహంలో జరిగిన దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో స్థానిక నాయకులు నాయుడు హనుమంతరావు, వీరగంధం ఆంజనేయులు, కరి వీరాంజనేయులు, రమేష్ తదితరులు ఉన్నారు.

హోరాహోరీగా వాలీబాల్ పోటీలు

ఒంగోలు(రూరల్), మార్చి 9: ఒంగోలు మండలం కరవదిలోని పీఆర్ఆర్ జడ్పీ హైస్కూలులో రిటైర్డ్ హెచ్ఎం సూరిగుచ్చి హనుమంతరావు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ శనివారం రాత్రి హోరాహోరీగా జరుగుతున్నాయి. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, విశాఖపట్నం జిల్లాల నుంచి వాలీబాల్ క్రీడాకారులు తరలివచ్చారు. చివరిరోజు ఆదివారం సాయంత్రం మహిళా వాలీబాల్ క్రీడాకారులతో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలను పెద్దసుబ్బారెడ్డి, ఎం.భాస్కర్‌రావు, ఆర్ఎంపీ ప్రభాకర్ (బాబు), మారెళ్ల ఆంజనేయులు, దేవరపల్లి నాగేశ్వరరావు, శిరిగిరి రంగారవు, గుట్టుపల్లి కోటేశ్వరరావు, కొల్లా వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి కోటి, లింగంగుంట రవిబాబు, పోకూరి శేషయ్య, సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. ఈ పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు.

రాష్ట్రస్థాయిలో జరుగుతున్న వాలీబాల్ పోటీలు ఆదివారం సాయంత్రంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా విజేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేయనున్నారు. అలాగే పలువురు అతిథులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

హాల్‌టికెట్లలో తప్పుల సవరణకు అవకాశం

ఒంగోలు(విద్య), మార్చి 9: ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్‌టిక్కెట్లలో తప్పులు ఉంటే సవరించుకునేందుకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ అవకాశం కల్పించారు. విద్యార్థుల మీడియం, సబ్జెక్టుల్లో ఏమైనా తప్పులు ఉంటే సవరిస్తారు. పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు తమ విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించి వారి మీడియం, సబ్జెక్టుల్లో తేడాలుంటే వెంటనే ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్‌కు తెలియజేయాలని డీఈవో డిసుభద్ర శనివారం ఓ ప్రకటనలో కోరారు.

పారిశుధ్య కార్మికుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 9: పంచాయతీల్లో పనిచేస్తున్న స్వచ్ఛ పారిశుధ్య కార్మికుల వివరాలను యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. స్వచ్ఛకార్మికుల జీవనోపాధిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అందులో భాగంగా గ్రామాల్లోని స్వచ్ఛ కార్మికుల వివరాలను ఆయా పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లోని పారిశుధ్య విభాగం వార్డు కార్యదర్శులు యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సర్వేకు పారిశుధ్య కార్మికులు కూడా సహకరించాలన్నారు.